# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 397 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, మంగళవారం.17.06.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





# జర్నలిస్టుల హక్కుల కోసం ముందుండి పోరాడే యూనియన్!

## భద్రతా సంక్షేమమే ధ్యేయంగా మహాసభలకు సిద్ధమైన పోరాటం..!

నివాస్ న్యూస్ విజయవాడ ప్రతినిధి జూన్ 16, 2025

అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 26న విజయవాడ ప్రెస్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు కన్వీనర్ బజ్జూర్ల శ్రీనివాస్ ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై, తమ హక్కుల సాధనకు మద్దతు తెలియజేయాలన్నారు.

ఈ మహాసభలో దిగ్విజయంగా ఆమోదించబోయే తీర్మానాల ముసాయిదాలోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి:

భృతి హక్కు: ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు నెలకు కనీసం రూ.22,000 జర్నలిస్ట్ భృతిగా చెల్లించాలి.

విద్యా కోటా: జర్నలిస్టుల పిల్లలకు మెడికల్, ఇంజనీరింగ్ సీట్లలో ప్రత్యేక కోటా కల్పించాలి. ఇది ESI తరహాలో ప్రత్యేకంగా "జర్నలిస్ట్ కోటా"గా గుర్తించాలి.

భద్రతా బీమా: జర్నలిస్టులకు ప్రమాద భీమా కింద రూ.50 లక్షలు, మరణించినపుడు రూ.1 కోటి ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం అందించాలి.

అక్రమ అరెస్టులకు అడ్డుకట్ట: ప్రత్యేక జీవో జారీ చేసి ఆధారాలు లేని అరెస్టులకు ముగింపు పలకాలి. ఆరోపణలు ఉంటే కోర్టులో తక్షణమే ఆధారాలు సమర్పించాలి.

పోలీసుల వేధింపులపై చర్యలు: పోలీసుల మానసిక, శారీరక వేధింపులపై జర్నలిస్టుల ఫిర్యాదు ఆధారంగా విచారణ జరిపి, తప్పుదొర్లిన అధికారులను బహిరంగంగా సస్పెండ్ చేయాలి.

ప్రాణభద్రత కోసం పోలీసు రక్షణ: జర్నలిస్టులు ప్రాణభయం ఉందని ఫిర్యాదు చేస్తే వారికి వెంటనే పోలీసు రక్షణ కల్పించాలి. అవసరమైతే తుపాకీ లైసెన్స్ మంజూరు చేయాలి.

మీడియా స్వేచ్ఛకు పరిరక్షణ: ఫోర్త్ ఎస్టేట్ స్వేచ్ఛను పరిరక్షిస్తూ, ప్రభుత్వాలు మీడియాపై ఒత్తిడులు తీసుకురాకుండా నిషేధించాలి.

వ్యతిరేక ప్రచారంపై సుమోటో కేసులు: జర్నలిస్టులపై అసత్య ప్రచారం జరిగినపుడు, పోలీసులు స్వయంగా సుమోటో కేసులు నమోదు చేయాలి.

వెల్ఫేర్ కార్పొరేషన్ ఏర్పాటు: జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా "జర్నలిస్ట్ వెల్ఫేర్ కార్పొరేషన్" ఏర్పాటు చేసి, కుటుంబాల సంక్షేమానికి తగిన సేవలు అందించాలి.

ఈ తీర్మానాలు దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు భద్రత, గౌరవం, ప్రాధాన్యత కల్పించే దిశగా రూపొందించబడ్డాయని, జర్నలిస్టు సమాజానికి కొత్త శక్తిని అందించేందుకు ఈ యూనియన్ తలపెట్టిన మహాసభలు చరిత్రలో మైలురాయిగా నిలుస్తాయని బజ్జూర్ల శ్రీనివాస్ స్పష్టంగా పేర్కొన్నారు.

"జర్నలిజం ఒక సేవ జర్నలిస్టులు సమాజానికి నాలుగో స్థంభం!" అనే ఆత్మవిశ్వాసంతో పంజా మోతాదిగా రాష్ట్రమంతా నుంచి జర్నలిస్టులు హాజరై, ఈ మహాసభను విజయవంతం



చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# నేడు అకౌంట్లలోకి డబ్బులు!





హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 16

తెలంగాణలో నేటి నుంచి 'రైతు భరోసా' డబ్బులు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. ఈ విషయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. పంట సాగయ్యే ప్రతి ఎకరానికీ పెట్టుబడి సాయం రైతులకు అందుతుందని స్పష్టం చేశారు. యాసంగికి సంబంధించి బోనస్ డబ్బులను కొద్దిరోజుల్లోనే రిలీజ్ చేస్తామని వెల్లడించారు. రైతు భరోసా కింద ఎకరాకు ఏడాదికి రెండు విడతల్లో రూ.12 వేల చొప్పున జమ చేయనుంది.

# సర్కార్ బడుల్లోఅత్యాధునిక సాంకేతిక బోధనే లక్ష్యం సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 16

నివాసంలో ఎన్జీవోలతో విద్యాశాఖ ఎంవోయూలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో తెలంగాణ విద్యాశాఖ నిన్న ఆరు ప్రముఖ స్వచ్ఛంద సంస్థలతో ఒప్పందాలు (ఎంఓయూ) కుదుర్చుకుంది. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు, ఎన్జీఓ ప్రతినిధులతో ఎంఓయూ పత్రాలపై సంతకాలు చేశారు. నందన్ నీలేకని నేతృత్వంలోని ఏక్ స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్ పాండే ఆధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్ దార్ నిర్వహిస్తున్న పైజామ్ ఫౌండేషన్, సఫీనా హుస్సేన్ ఆధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ వంటి సంస్థలు ఎంఓయూ కుదుర్చుకున్న ఎన్జీవోల జాబితాలో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కె.




కేశవరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, ప్రత్యేక కార్యదర్శి హరిత, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పాఠశాల విద్యా సంచాలకులు నర్సింహారెడ్డి, త్వరలో పాఠశాల విద్యా సంచాలకుడిగా బాధ్యతలు చేపట్టనున్న నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# 'తల్లికి వందనం'.. ఆనందంపై చంద్రబాబు ఆరా!

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 16

ఏపీలో కూటమి ప్రభుత్వం పక్షాన ఇచ్చిన 'సూపర్-6' హామీల్లో కీలకమైన తల్లికి వందనం పథకాన్ని గత గురువారం ప్రారంభించారు. శుక్రవారం, శనివారాల్లో లబ్ధిదారులైన మహిళల ఖాతాల్లో రూ.13000 చొప్పున నిధులు జమ చేశారు. ఇంట్లో ఒక తల్లికి ఎంత మంది చదువుకునే చిన్నారులు ఉన్నా.. వారందరికీ ఈ సొమ్ములు జమ చేస్తామని చెప్పినట్టుగానే.. ప్రస్తుతం అదే పనిచేస్తున్నారు. దాదాపు 85 శాతం మందికి ఈ నిధులు ఇచ్చేశారు. కుటుంబంలో ముగ్గురు పిల్లలున్నా..చివరకు అయిదుగురు పిల్లలు ఉన్నా.. నిధులు ఇచ్చారు. సహజంగా నే ఇంత పెద్ద కార్యక్రమం చేపట్టినప్పుడు.. ప్రభుత్వం క్రెడిట్ కోరుకోవడంలో తప్పులేదు. ప్రస్తుతం సీఎం చంద్రబాబు అదే పనిచేశారు. ఆదివారం పార్టీ నాయకులకు ఆయన ఫోన్ చేసి.. ప్రజల సంతృప్తి ఎలా ఉందన్నది ఆరా తీశారు. మహిళల ఆనందాన్ని తెలుసుకున్నారు. తల్లికి వందనం పథకంపై ఆనందం ఎలా ఉందని ప్రశ్నించారు. మొత్తంగా క్షేత్రస్థాయిలో పరిస్తితిని ఆయన అడిగి విచారించారు. ఈ సందర్భంగా ఎక్కువ మంది ఆనందం వ్యక్తం చేయడం గమనార్హం. అయితే.. గ్రామీణ భారతంలో సర్పంచులు, వార్డు మెంబర్ల పిల్లలకు ఈ పథకం చేరకపోవడాన్ని తమ్ముళ్లు చంద్రబాబు దృష్టికి తీసుకు వచ్చారు. వైసీపీ హయాంలో వారికి కూడా అందిందని.. ఇప్పుడు వారిని తప్పించారని చెప్పారు. దీనిపై చంద్రబాబు సరిచూస్తామని వారికి హామీ ఇచ్చారు. ఇక, పట్టణాలు, నగరాల్లో కూడా.. లబ్ధిదారుల సంఖ్యను కుదించడంపై తమ్ముళ్లు వివరాలు సమర్పించారు. 300 యూనిట్ల విద్యుత్ వినియోగం చేసిన వారిని ఈ పథకం నుంచి తప్పించారు. అలాగే.. నాలుగు చక్రాల వాహనాలు ఉన్నవారిని కూడా తీసేశారు. ఈ విషయంపై ప్రజల్లో అసంతృప్తి ఉందని.. వీరికి వేరే రూపం లో అయినా.. ప్రభుత్వం సాయం అందించాలని సూచించారు. పైగా.. తెల్లరేషన్ కార్డును కొలమానంగా తీసుకున్నా.. వారిలో కూడా చాలా మందికి ఈ పథకం చేరలేదని చెప్పుకొచ్చారు. ఒకవైపు సంతృప్తి ఉందని చెబుతూనే.. మరోవైపు.. లోపాలను కూడా ఎత్తి చూపారు. ఈ పరిణామాలపై చంద్రబాబు చర్చిస్తానని హామీ



ఇవ్వడం గమనార్హం.

### కొత్త రేషన్‌కార్డులకు 1.18 లక్షల దరఖాస్తులు

రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్‌కార్డుల కోసం 1,18,479 దరఖాస్తులు ప్రభుత్వానికి అందాయి. వీటిలో సోమవారం నాటికి రాష్ట్ర ప్రభుత్వం 51,075 దరఖాస్తులకు ఆమోదం తెలిపింది. వీరికి త్వరలోనే కార్డులు మంజూరు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. అదే సమయంలో వివిధ కారణాలతో 12,955 దరఖాస్తులను తిరస్కరించారు. మిగిలిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ కొనసాగుతోంది. ఇకెవైసితో లింకు చేసి, ప్రతి దరఖాస్తును పరిశీలిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, ఆ ప్రక్రియ అధికారికంగా గత నెలలోనే ప్రారంభమైంది. కొత్త రేషన్‌కార్డులతో పాటు, పాత కార్డుల్లో పేర్లలో తప్పులు, కార్డు విభజన చేయడం, ఆధార్‌లో తప్పుల సవరణ, రేషన్ కార్డులో అదనంగా పేర్లు చేర్చడం, అడ్రస్ మార్పు, కొత్త రేషన్ కార్డులకు దరకాస్తులు, రేషన్ కార్డుల సరెండర్ ఇలా వివిధ అవసరాల కోసం కూడా రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులు కోరిన విషయం తెలిసిందే. వీటన్నింటికి కలిపి 11,65,073 దరకాస్తులు ప్రభుత్వానికి అందినట్లు ఎపి సేవా సర్వీసెస్ డ్యాష్‌బోర్డులో పేర్కొన్నారు. రేషన్ కార్డును విభజించాలంటూ 1,04,562 దరకాస్తులు, రేషన్‌కార్డుల్లో అదనంగా పేర్లు చేర్చాలంటూ 8,58,089 దరకాస్తులు ప్రభుత్వానికి అందాయి.

# విశాఖ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 16

ఘనస్వాగతం పలికిన ఎంపీ సీఎం రమేష్, మంత్రి కొల్లు రవీంద్ర, ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజాప్రతినిధులు, ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు, పార్టీ శ్రేణులు. విమానాశ్రయానికి వచ్చిన ప్రజలు, పార్టీ శ్రేణులతో కలిసి ఫోటోలు దిగిన మంత్రి లోకేష్. నేడు విశాఖలో పర్యటించనున్న మంత్రి నారా లోకేష్.. ఈ నెల 21న విశాఖలో జరగనున్న ప్రపంచ యోగా దినోత్సవ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్వహించనున్న సమీక్షలో పాల్గొననున్న మంత్రి నారా లోకేష్. మధ్యాహ్నం 2 గం.లకు విశాఖలోని నోవాటెల్ హోటల్ లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడునిర్వహించనున్న సమీక్షలో పాల్గొననున్న మంత్రి లోకేష్. విశాఖలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రపంచ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు ఇప్పటికే పిలుపునిచ్చిన మంత్రి లోకేష్.

# నేడు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రుల సమావేశం!!



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 16

బంజారాహిల్స్‌లోని ఐ సి సి సి లో మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం రైతుబంధు నిధుల విడుదల, స్దానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై ప్రధాన చర్చ డిప్యూటీ సీఎంతో పాటు మంత్రులు, ముఖ్య శాఖల అధికారులు పాల్గొనే అవకాశం

# సైప్రస్‌లో ప్రధాని మోదీకి ప్రవాస భారతీయుల ఘన స్వాగతం

**భారత్-సైప్రస్ ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే లక్ష్యంగా మోదీ పర్యటన**

**నిన్న సైప్రస్ అధ్యక్షుడితో ప్రధాని మోదీ భేటీ**

**నేడు పలు కీలక ఒప్పందాలపై సంతకాలు చేసే అవకాశం**

**జీ7 సదస్సులో పాల్గొనే ముందు ప్రధాని మోదీ సైప్రస్ పర్యటన**

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 16 భారత ప్రధాని నరేంద్ర మోదీ సైప్రస్ పర్యటనలో భాగంగా నిన్న ఆ దేశంలో అడుగుపెట్టారు. రెండు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని సైప్రస్‌లో పర్యటించడం ఇదే ప్రథమం కావడంతో ఈ పర్యటనకు విశేష ప్రాధాన్యత ఏర్పడింది. అక్కడ స్థిరపడిన ప్రవాస భారతీయులు ప్రధాని మోదీకి అత్యంత ఉత్సాహంగా, ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ ఘన స్వాగతానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. సైప్రస్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి భారత్ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఆదివారం సైప్రస్ రాజధాని నికోసియాకు చేరుకున్న ప్రధాని మోదీకి ఆ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్, ఇతర ఉన్నతాధికారులు సాదరంగా స్వాగతం పలికారు. ఈ ప్రత్యేక ఆదరణకు గాను ఆ దేశ అధ్యక్షుడికి ప్రధాని మోదీ సోషల్ మీడియా ద్వారా ధన్యవాదాలు తెలియజేశారు. 2026లో సైప్రస్ యూరోపియన్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్న విషయం తెలిసిందే. అలాగే భారత్ ఆ ప్రాంతంలో తన ఉనికిని పటిష్ఠం చేసుకోవాలని చూస్తున్న సమయంలో ఈ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. "సైప్రస్ ఒక సన్నిహిత మిత్రదేశం. మధ్యధరా ప్రాంతం, యూరోపియన్ యూనియన్‌లలో ఒక ముఖ్యమైన భాగస్వామి" అని ప్రధాని మోదీ అభివర్ణించారు. వాణిజ్యం, పెట్టుబడులు, భద్రత, సాంకేతికత, ప్రజల మధ్య సంబంధాలు వంటి రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించుకోవడానికి అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. నిన్న సైప్రస్ ప్రధాన ఆర్థిక కేంద్రమైన లిమాసోల్‌లో ప్రధాని మోదీ, అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్ ఇరు దేశాల వ్యాపార ప్రముఖులతో సమావేశమయ్యారు. ఆర్థిక సహకారాన్ని పెంపొందించుకోవడంపై ఇరుపక్షాలు ఆసక్తి కనబరిచాయి. ద్వైపాక్షిక సంబంధాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లే




ఉద్దేశంతో నేడు అధికారిక చర్చలు, బహుళస్థాయి సహకార ఒప్పందాలపై సంతకాలు జరగనున్నాయి. ఈ పర్యటన కేవలం ద్వైపాక్షిక సంబంధాలకే పరిమితం కాకుండా భారత్‌కు సంబంధించిన అంతర్జాతీయ అంశాలపై సైప్రస్ అందిస్తున్న మద్దతుకు కృతజ్ఞతగా నిలుస్తోంది. అంతేకాకుండా టర్కీ, పాకిస్థాన్‌లతో కూడిన ప్రాంతీయ క్లిష్టతల నేపథ్యంలో ఇది ఒక సున్నితమైన దౌత్య సంకేతంగా కూడా భావిస్తున్నారు. కాగా, సైప్రస్ పర్యటన ముగించుకుని ప్రధాని మోదీ కెనడాలో జరిగే జీ7 సదస్సులో పాల్గొంటారు. ఆ తర్వాత ఆయన క్రొయేషియాలో పర్యటిస్తారు.

# నిరుపేద గిరిజన విద్యార్థినికి ఆర్థిక సహాయం

హనుమకొండ జిల్లా జూన్, 16 నివాస్ న్యూస్ ప్రతినిధి:- పేద గిరిజన జర్నలిస్ట్ ల పిల్లలకు చేయూతనిస్తున్న ఐసిఐసి బ్యాంక్ ఉద్యోగి కిరణ్ నాయక్ దంపతులు మెరుగైన విద్య, క్రీడారంగంలో ప్రతిభ చాటేందుకు పేద పిల్లలను ప్రోత్సహిస్తు ప్రతినెల ఆర్థిక సహాయం చేసేందుకు కుటుంబ సమేతంగా ముందుకులితొలిసారిగా గిరిజన క్రీడాకారీనికి నగదు అందజేతఅభినందించిన టి డబ్ల్యూ జేఏ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ నాయక్, సంగే౦ మాజీ జడ్పిటిసి వీరమ్మ

హనుమకొండ నక్కలగుట్ట:- మహబూబాబాద్ జిల్లా మారుమూల గిరిజన తాండ మాదాపురం తేజావత్ తండా కు చెందిన నిరుపేద గిరిజన క్రీడాకారిణి తేజావత్ బాను రేఖ కు హనుమకొండ కు చెందిన ఐసిఐసి బ్యాంక్ ఉద్యోగి కిరణ్ నాయక్ కుటుంబం ప్రతినెల ఆర్థిక సహాయం చేయడానికి ముందుకొచ్చింది... ఆదివారం హనుమకొండ వికాస్ నగర్ లోని భూక్య కిరణ్ నాయక్ గృహంలో నగదు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సమేతంగా వారి చిన్న కూతురు భూక్య ఆశ్రిస్తా సాయి, వారి కుటుంబ సభ్యులు భూక్య కిరణమై, భూక్య ఆద్విత్ సాయి చేతుల మీదుగా అందజేశారు.. ఈ సందర్భంగా ఐసిఐసి బ్యాంక్ ఉద్యోగి కిరణ్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండి సేవలు చేస్తూ తమ పిల్లలను చదివించుకోలేక ఇబ్బందులు పడుతున్న గిరిజన జర్నలిస్టులకు తన వంతు సహాయ సహకారం చేయడం ఆనందంగా ఉ ందన్నారు.. ఈ సహాయంను అందిపుచ్చుకొని విద్య మరియు



క్రీడారంగంలో మంచి ప్రతిభ కనబరచాలని విద్యార్థినికి సూచించారు.. హకీంపేట స్టేట్ స్పోర్ట్ స్కూల్ లో విద్యా అభ్యసిస్తు, ఆర్చరీ క్రీడాకారాణిగా భాను రేఖ జాతీయస్థాయిలో విజయం సాధించి పుట్టిన ఊరికి గిరిజన జాతికి మంచి పేరు తీసుకురావాలన్నారు.. ఈ సందర్భంగా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ.. విద్య మరియు క్రీడారంగం ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చిన కిరణ్ నాయక్ కుటుంబానికి ఆయన అభినందించారు.. ఈ కార్యక్రమంలో సంగం మండల మాజీ జడ్పిటిసి గూగుల్లోతు వీరమ్మ గోపీ సింగ్, హుస్సేన్ నాయక్, లావుడియా రాజు నాయక్, తేజావత్ రవినాయక్,హైదరాబాద్అధ్యక్షులు రామ్ కుమార్ పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ పాల్వంచ వారి ఆధ్వర్యంలో డాన్ టూ డస్క్ కార్యక్రమాలు







నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ: ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ వారి ఆదేశంతో డాన్ టు డస్క్ అనగా సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు సమాజ సేవ చేసే కార్యక్రమం. ఈ కార్యక్రమంలో భాగంగా ఉచిత షుగర్ టెస్టు కార్యక్రమం పేషెంట్లకు విజయ కేర్ హాస్పిటల్ డాక్టర్స్ గోపి నందన్ అనూష లక్ష్మి సహకారంతో నిర్వహించడం జరిగింది. తదుపరి శిశు మందిర్ స్కూల్ కి ఒక నీటి ట్యాంకు, మరియు ఆ స్కూల్లో చదువుతున్న చిన్నారులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఐదుగురికి నిత్యావసర వస్తువులు బియ్యం, పప్పు,ఉప్పు,మంచి నూనె, పాల్వంచ వాసవి క్లబ్ నాయకులు చుండూరి శ్రీనివాసరావు శ్రీలక్ష్మీ దంపతుల సహకారంతోఐదు కిట్ లు ఇవ్వడం జరిగింది. అంతేకాక ఒక రైతుకు సన్మానం చేసి ఒక బేషన్ మరియు పార ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ బండారు వెంకటేశ్వరరావు, ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రేపాక రాజ మనోహర్ హాజరయ్యారు. చాంబర్ ఆఫ్ కామర్స్ కన్వీనర్ చలవాది ప్రకాష్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ పెండ్యాల రోజులక్ష్మి, ఇంటర్నేషనల్ నాయకులు దారా నరసింహారావు, మిరియాల నాగశ్రీలత మరియు వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సంకా సర్వేష్, సెక్రటరీ దారా శంకర్, వనిత వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సంకా రమ, సెక్రటరీ దారా మాధవి, ట్రెజరర్ దొంతు మౌనిక పాల్గొన్నారు

# కేసీఆర్ రైతు వేదికల్లో రేవంత్ సర్కారు పండుగ

**రైతుల సంఘటితం కోసం కేసీఆర్ ఆరాటం**

**2,601 రైతు వేదికల్ని కట్టించిన నాటి సీఎం**

**పైసా ఇవ్వకుండా సౌకర్యాలు కల్పించాలని**

**ఏఈవోలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలు**

**ఫ్లెక్సీలు, టీ, టిఫిన్ల ఖర్చుల భారమంతా**

**ఏఈవోలపైనే తామెక్కడ తేవాలని ఆగ్రహం**

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 16

హైదరాబాద్, జూన్ 16 రైతుల మేలు కోసం మాజీ సీఎం కేసీఆర్ చేసిన పనులు ఫలితాన్నిస్తున్నాయి. నాడు రైతులను సంఘటితం చేసేందుకు, వ్యవసాయ నూతన విధానాలను వారికి చేరవేసేందుకు ఆయన నిర్మించిన రైతు వేదికలు ఇప్పుడు వారికి మేలు చేస్తున్నాయి. ఇప్పుడా వేదికల్లో కాంగ్రెస్ సర్కారు పండగ చేస్తున్నది. 1,304 రైతు వేదికల్లో రైతునేస్తం కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ప్రారంభించనున్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు సాగు మెళకువలు, సలహాలు, సూచనలు ఇవ్వనున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

**బీఆర్ఎస్ హయాంలోనే ప్రారంభం**

వాస్తవానికి ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ సర్కారు గతంలోనే ప్రారంభించింది. తొలిదశలో 130 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సదుపాయాన్ని కల్పించింది. ప్రతి రైతు వేదికలో టీవీ, నెట్ కనెక్షన్ కల్పించి రైతులకు వీడియో సందేశం ద్వారా సూచనలు, సలహాలను అందించడం ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని 2,061 రైతువేదికల్లోనూ అమలు చేయాలని నిర్ణయించి కార్యాచరణ కూడా ప్రారంభించింది. అయితే అంతలోనే ఎన్నికలు రావడం, కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి రావడంతో అది నిలిచిపోయింది. నాటి బీఆర్ఎస్ ప్రణాళికను ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు అమలు చేస్తున్నది.

**పైసా లేకున్నా ఫంక్షన్ మాత్రం ఘనంగా**

సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించబోయే రైతునేస్తం కార్యక్రమానికి సంబంధించి అన్ని రైతువేదికల్లో ఘనంగా ఏర్పాట్లు చేయాలని ఏఈవోలకు ఆదేశాలు




వెళ్లాయి. ప్రతి రైతు వేదికలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, వందల సంఖ్యలో రైతులను సమీకరించాలని, వీడియో కాన్ఫరెన్స్ వీక్షించేలా టెంట్లు, కుర్చీలు ఏర్పాటు చేయాలని, కార్యక్రమానికి వచ్చిన రైతులకు తాగునీరు, టీ వంటి ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీచేశారు. అంతా బాగానే ఉన్నా ఇందుకోసం ఏఈవోలకు నయా పైసా కూడా ఇవ్వలేదు. నిధులు ఇవ్వకుండా ఏర్పాట్లు మాత్రం ఘనంగా ఉండాలంటే ఎలా అని ఏఈవోలు ప్రశ్నిస్తున్నారు. దీంతో స్పందించిన వ్యవసాయ శాఖ మొక్కుబడిగా ప్రతి రైతు వేదికకు రూ. 5 వేల చొప్పున కేటాయించినట్టు తెలిసింది. ఇందుకు సంబంధించి ఆదివారం రాత్రి సర్క్యులర్ జారీచేసింది. అయితే ఈ నిధులను ఎప్పుడు విడుదల చేస్తామనే అంశంపై మాత్రం స్పష్టత ఇవ్వకపోవడం గమనార్హం. దీంతో సోమవారం నాటి ఖర్చులను ఏఈవోలే తమ జేబుల్లోంచి పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.


**రైతులకు ఒక వేదిక ఉండాలనే**

గ్రామాల్లో రైతులను ఒక చోట చేర్చి వారికి వ్యవసాయ సంబంధిత అంశాలు వివరించేందుకు సరైన వేదిక కరువైంది. ఈ పరిస్థితుల్లో రైతులకు ఒక వేదిక కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా రైతువేదిక పేరుతో ప్రాంగణాల నిర్మాణాన్ని చేపట్టారు. ప్రతి ఐదువేల ఎకరాలను ఒక క్లస్టర్‌గా విభజించి ప్రతి క్లస్టర్‌కు ఒక రైతువేదిక చొప్పున 2,601 రైతు వేదికల్ని నిర్మించారు. ఒక్కో రైతు వేదిక కోసం రూ. 22 లక్షల చొప్పున రూ. 572 కోట్లు వెచ్చించారు. దీంతో పాటు ప్రతి క్లస్టర్‌కు ఒక ఏఈవోను నియమించి వ్యవసాయ సేవల్ని రైతులకు మరింత చేరువ చేసే ప్రయత్నం చేశారు.

# నేడు విశాఖలో చంద్రబాబు పర్యటన!

అమరావతి నివాస్ న్యూస్ జూన్ 16

సీఎం చంద్రబాబు నాయు డు ఈరోజు విశాఖపట్నంలో పర్యటించనున్నారు. అధి కారిక వర్గాల సమాచారం ప్రకారం, ముఖ్యమంత్రి ఉదయం 10:40 గంటలకు విశాఖపట్నం విమానాశ్ర యానికి చేరుకుంటారు. అనంతరం బీచ్‌రోడ్డుకు వెళ్లి, యోగా వేడుకలకు సంబంధించి ప్రధాన వేదికల వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తారు. ఆ తర్వాత ఏయూ ఇంజ నీరింగ్ కళాశాల మైదానా నికి చేరుకుంటారు. మధ్యాహ్నం నోవాటెల్ హోటల్‌కి వెళ్లి అక్కడే అధికారులతో సమీక్షిస్తారు. పీఎంపాలెంలోని వైజాగ్ కన్వెన్షన్ సెంటర్‌లో టీడీపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని... యోగా వేడుకలకు జనం సమీకరణ విషయంలో చేపట్టాల్సిన అంశాలపై నేతలు, కార్య కర్తలు, ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేస్తారు. సాయంత్రం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నివాసానికి చేరుకుని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. అనంతరం విజయవాడకు తిరుగుపయనం అవుతారు. ఇక, సీఎం పర్యటన నేపథ్యంలో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన మంత్రులు, ఉన్నతాధికారులతో పాటు మంత్రులు పార్థసారథి, డోలా శ్రీబాలవీరాంజ నేయస్వామి ఆదివారం విశాఖకు చేరుకున్నారు.



విశాఖపట్నాన్ని ఆర్థిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు ఈ ఏడాది ప్రారంభంలోనే స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే.. ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో ఈనెల 17 నుంచి 21 వరకు నగరంలో తాత్కాలిక రెడ్ జోన్ ప్రకటించారు. దీంతో నగరంలో భద్రతను కూడా కట్టుదిట్టం చేశారు.

# ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరవుతున్న తీరుపై పొంగులేటి విమర్శలు

**కాళేశ్వరం విచారణలో కేసీఆర్ లాగే కేటీఆర్ వ్యవహరిస్తున్నారంటూ పొంగులేటి విమర్శలు**

**ఫార్ములా ఈ కార్ రేస్ కేసు దర్యాప్తులో ప్రభుత్వ ప్రమేయం ఉండదని వెల్లడి**

**పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని స్పష్టీకరణ**

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 16

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫార్ములా ఈ కార్ రేస్ కేసుకు సంబంధించి ఏసీబీ విచారణకు హాజరవుతున్న తీరుపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శలు గుప్పించారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఇలాగే హంగామా చేశారని, ఇప్పుడు కేటీఆర్ కూడా అదే పంథాను అనుసరిస్తున్నారని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వానికి కక్ష సాధింపు చర్యలు చేపట్టే ఉద్దేశం లేదని ఆయన స్పష్టం చేశారు. "ఏసీబీ విచారణకు వెళ్తూ కేటీఆర్ ఇంత హడావుడి చేయడం అవసరమా?" అని ఆయన ప్రశ్నించారు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసు విచారణలో ప్రభుత్వ ప్రమేయం ఏమాత్రం ఉండదని ఆయన తేల్చిచెప్పారు. విచారణ అనంతరం ఏసీబీ సమర్పించే నివేదిక ఆధారంగానే తదుపరి చర్యలు ఉంటాయని మంత్రి వివరించారు. తమ ప్రభుత్వానికి ఎవరిపైనా కక్ష సాధించాలన్న ఆలోచన లేదని పునరుద్ఘాటించారు. రాబోయే పంచాయతీ ఎన్నికల గురించి మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో ఉందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. "త్వరలోనే పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. బీసీ రిజర్వేషన్లకు మేం కట్టుబడి ఉన్నాం. పెంచిన రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేసి తీరుతాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయమని ఆయన జోస్యం చెప్పారు అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. "మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్లు రాలేదని ఎవరూ




నిరాశ చెందవద్దు. దశలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు ఇప్పించే బాధ్యత నాది" అని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉన్నప్పటికీ, తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే అనేక హామీలను నెరవేర్చామని గుర్తుచేశారు. మిగిలిన హామీలను కూడా త్వరలోనే అమలు చేస్తామని తెలిపారు.

# నేడు 1,034 రైతు వేదికల్లో 'రైతు నేస్తం' ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 16

వ్యవసాయ వర్సిటీలో ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి తుమ్మల రైతు వేదికలలో ఏర్పాట్లపై కలెక్టర్లకు ఆదేశాలు జారీ హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా సోమవారం 1,034 రైతు వేదికల్లో 'రైతునేస్తం'కార్యక్రమం ప్రారంభం కానుంది. సాయంత్రం 4 గంటలకు ప్రొ.జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం యూనివర్సిటీ ఆడిటోరియంలో అధికారులతో కలసి సమీక్షించారు. రైతు వేదికలలో చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లాల కలెక్టర్లకు మంత్రి తుమ్మల పలు ఆదేశాలు జారీ చేశారు. రైతునేస్తం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా రైతువేదికలలో ప్రసారం చేయడానికి తగిన ఏర్పాట్లు చేశామని, విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియంలో దాదాపు 1,500 మంది రైతులు పాల్గొంటారని ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి తెలిపారు. ఏర్పాట్లను పర్యవేక్షించిన అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ, ఇప్పటికే 566 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం కల్పించామని, ప్రతీ మంగళవారం రైతునేస్తం కార్యక్రమం ద్వారా శాస్త్రవేత్తలతో ప్రత్యక్షంగా ముఖాముఖి, ఆదర్శరైతుల అనుభవాలు, వ్యవసాయరంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణలను రైతులకు తెలియజేస్తున్నామని




తెలిపారు. ఇప్పటి వరకు 6.35 లక్షల మంది రైతులు ప్రతీ మంగళవారం నిర్వహించే రైతునేస్తం కార్యక్రమంలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవడంతోపాటు ఇతర రైతుల అనుభవాలను తెలుసుకొన్నారని చెప్పారు. తాజాగా ఈ 'వీడియో కాన్ఫరెన్స్ సదుపాయాన్ని', మరొక 1,034 రైతు వేదికలకు కల్పించబోతున్నామని, వీటిని ప్రారంభించాల్సిందిగా సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలను వ్యవసాయ శాఖ తరఫున ఆహ్వానించామని తెలిపారు. కాగా, రైతు వేదికలకు హాజరైన రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖిగా మాట్లాడనున్నట్లు తుమ్మల తెలిపారు. ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి తుమ్మల విజప్తి చేశారు.

# ఉపాధ్యాయ బదిలీలు పూర్తి

అమరావతి :నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్, మున్సిపల్ పాఠశాలల్లోని ఉపాధ్యాయుల బదిలీలు పూర్త య్యాయి. మే 21 నుంచి ప్రారంభమైన ఈ ప్రక్రియ ముగిసిందని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానోపాధ్యాయులు (హెచ్‌ఎం), స్కూల్ అసిస్టెంట్లు (ఎస్ఎ), భాషా పండితులు (ఎల్‌పి), వ్యాయామ ఉపాధ్యాయులు (పిఇటి), సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జిటి)కు బదిలీలు, ఉద్యోగోన్నతుల ప్రక్రియ విజయవంతంగా ముగిసిందని ప్రకటిం చారు. రాష్ట్ర వ్యాప్తంగా 67,732 మంది ఉపాధ్యా యులు బదిలీ కాగా, 4,477 మంది ఉద్యోగోన్నతులు పొందినట్లు వెల్లడించారు. ముగిసిన బదిలీలు, ఉద్యోగోన్నతులపై ఏవైనా అభ్యంతరాలుంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసిన జిల్లా, జోనల్ స్థాయి 'సమస్యల పరిష్కార కమిటీ'ని ఉపాధ్యా యులు సంప్రదించవచ్చునని తెలిపారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబమైన బోనాల పండుగకు ముఖ్య తేదీలు ఖరారు.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 16**

జూన్ 26న గోల్కొండ అమ్మవారికి, 29న విజయవాడ కనకదుర్గమ్మకు బోనం. జులై 2న బల్కంపేట ఎల్లమ్మ తల్లికి, 4న జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లికిహొబోనం. జులై 10న ఉజ్జయినీ మహంకాళి అమ్మవారికి బోనం. జులై 13న ఉజ్జయినీ మహంకాళి బోనాల జాతర, 14న రంగం, అమ్మవారి ఘటం ఊరేగింపు జులై 15న చార్మినార్ భాగ్యలక్ష్మీ అమ్మవారికి, 17న లాల్ దర్వాజ సింహవాహినీ అమ్మవారికిహొబోనం. జులై 20న పాతబస్తీ, లాల్ దర్వాజ సింహవాహిని బోనాల జాతర, 21న ఘటాల ఊరేగింపు.

## అన్ని రంగాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 16**

గద్దర్ అవార్డుల ప్రదానంతో సినీ రంగానికి ప్రభుత్వం గౌరవం తీసుకువచ్చింది. గత 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం నంది అవార్డుల ప్రదానం నిర్వహించకుండా సినీ రంగానికి తగిన గౌరవం ఇవ్వలేదు. అన్ని రంగాలతో పాటు సినీ రంగం అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వలక్ష్యం. టీపీసీసీ చీఫ్,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్.

## నేడే 'రైతు నేస్తం' ప్రారంభోత్సవం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 16**

1034 రైతు వేదికల్లో ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి గారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు వేదికల వద్ద ఉన్న రైతులతో మాట్లాడనున్నహొసీఎం. వ్యవసాయ విశ్వవిదాలయ ఆడిటోరియంలో ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించినహొవ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## ఆధునీకరించక నీటి ఇక్కట్లు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

మంగళగిరి రూరల్ : పంట కాల్వలన్నింటినీ ఆధునికరించాలని, కాల్వల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్క, తూటికాడలను, మట్టి మేటలను తొలగించి చివరి భూముల వరకూ సకాలంలో సాగునీటిని అందించాలని రైతు, కౌలురైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఆయా సంఘాల నాయకులు పలు కాల్వలను సోమవారం పరిశీలించారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం



**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 16**

రిజర్వేషన్ల అంశంతో ముడిపడి ఉన్న స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రకటన చేయడాన్ని తప్పుబట్టిన మహేశ్ కుమార్ గౌడ్ కేబినెట్లో చర్చించాల్సిన అంశాలను ముందుగానే మీడియాతో మాట్లాడితే ఎలా అని అసహనంలి ఒకరి మంత్రిత్వ శాఖ అంశంపై వేరొకరు మాట్లాడం సరికాదు కోర్టు పరిధిలో ఉన్న అంశాలపై మాట్లాడేటప్పుడు అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని జాగ్రత్తగా ఉండాలని సూచించిన మహేష్ కుమార్ గౌడ్

## ఎనిమిది వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన పంచాయతీ కార్యదర్శి




**సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ జూన్ 16**

పట్లోళ్ల నాగలక్ష్మి, బుధేరా గ్రామ పంచాయతీ, మునిపల్లి మండలం, సంగారెడ్డి జిల్లా,పంచాయతీ కార్యదర్శి బుధేరా గ్రామపంచాయతీ కార్యాలయంలో, మెదక్ రేంజ్‌లోని ఎసిబి అధికారులు అధికారిక అనుకూలంగా వ్యవహరించినందుకు, అంటే "వాటర్ సర్వీసింగ్ సెంటర్ షెడ్‌ను ఏర్పాటు చేయడానికి మరియు ఫిర్యాదుదారుడి ఓపెన్ ప్లాట్‌కు కొత్త ఇంటి నంబర్‌ను కేటాయించడానికి అనుమతి ఇచ్చినందుకు" ఫిర్యాదుదారుడి నుండి రూ. 8,000/- లంచం డిమాండ్ చేసి స్వీకరించినప్పుడు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు

## ములుగు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏసీబీ దాడులు




**ములుగునివాస్ న్యూస్ జూన్ 16**

ఉపాధ్యాయుని వద్దనుండి రూ.15000/- లంచం తీసుకుంటూ దొరికిన జిల్లా విద్యాదికారి(డిఇఓ) జి.పాణిని రూ.5000/- రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన జూనియర్ అసిస్టెంట్ దిలీప్ పట్టుబడ్డాడు ఇద్దరిని కోర్టులో హాజరుపర్చనున్నట్లు తెలిపిన ఏసీబీ డీఎస్పీ

## పాఠశాలకు చేరిన బాలుడు

యర్రగొండపాలెం : యర్రగొండపాలెం మండలంలోని వేగినాటి కోటయ్య కాలనీకి చెందిన కోటేశ్వరరావు అనే బాలుడు చిన్నతనంలోనే బాల కార్మికునిగా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అతని తల్లిదండ్రులు శ్రీను, రమణమ్మ దంపతులు నిరుపేదలు. ఈ విషయం తెలుసుకున్న షాట్స్ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ రావి సునీల్ కుమార్ ఆదేశాల మేరకు సార్డ్స్ ఏపిఎం మందా మరియబాబు వెంటనే స్పందించి ఆ బాలుడి కుటుంబాన్ని కలిసిన అనంతరం వారితో కౌన్సిలింగ్ నిర్వహించారు. విద్య అవసరాన్ని వివరించారు. మోటివేషన్ కలిగించిన తర్వాత యార్రగొండపాలెంలోని గురుకుల పాఠశాలలో ఏడో తరగతిలో చేర్పించారు. ఈ విషయంలో ఎంఈఓలు ఆంజనేయులు, మల్లు నాయక్‌లు ముఖ్య పాత్ర పోషించారు. వారి సూచనలు, సలహాలు, సహకారంతో కోటేశ్వరరావు చదువుకునేందుకు గురుకుల పాఠశాలకు చేరాడు. ఈ సందర్భంగా మందా మరియబాబు మాట్లాడుతూ చిన్న పిల్లలతో పనిచేయించటం చైల్డ్ లేబర్ చట్టం ప్రకారం నేరం. అందుకే ప్రతి ఒక్కరూ దీన్ని గమనించి, పిల్లలను బడిలో చేర్పించేందుకు కృషి చేయాలి అన్నారు.

## కేటీఆర్ పై ఏసీబీ ప్రశ్నల వర్షం కేటీఆర్ ఇంటికా? జైలుకా? బీఆర్ఎస్ శ్రేణుల్లో టెన్షన్

**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 16**

ఫార్ములా -ఈ కార్ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఇవాళ ఉదయం బంజారాహిల్స్‌లోని ఏసీబీ ప్రధాన కార్యాలయానికి చేరుకోగా అడ్వకేట్ రామచందర్‌రావుతో కలిసి లోపలికి అనుమతి ఇచ్చారు. ఈ కేసులో ఏ1గా ఉన్న కేటీఆర్‌ను ఏసీబీ జాయింట్ డైరెక్టర్ రితురాజ్, డీఎస్పీ శర్మ, కేసు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ మాజీద్ ఖాన్‌తో కూడిన ఐదుగురు సభ్యుల బృందం ప్రశ్నిస్తోంది. ఈ కేసులో ఇప్పటికే ఈ ఏడాది జనవరిలో కేటీఆర్‌ను విచారించిన ఏసీబీ ఈనెల 13వ తేదీన రెండోసారి నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే నేడు విచారణకు హాజరయ్యారు. నిధుల దుర్వినియోగం, విదేశీ కంపెనీకి నగదు బదిలీకి సంబంధించి ఆయనపై ఏసీబీ అధికారులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఎఫ్ఈవో కంపెనీకి చెందిన ప్రతినిధులతోపాటు ఈ కేసులో మరికొంతమంది ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

తెలంగాణ భవన్‌కు తాళం.

కేటీఆర్ విచారణ నేపథ్యంలో ఏసీబీ ఆఫీస్ ముందు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు ఏసీబీ కార్యాలయంవైపు రాకుండా భారీగా పోలీసులు మోహరించారు. అలాగే తెలంగాణ భవన్ గేటుకు పోలీసులు తాళం వేశారు. మరోవైపు ఇవాళ సీఎం పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు రానున్న నేపథ్యంలో అటువైపు బీఆర్ఎస్ శ్రేణులు దూసుకురాకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఆ పరిసర ప్రాంతాల్లో సిబ్బందిని మోహరించడమే కాకుండా కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు సమీపంలో ఉన్న నీలోఫర్ కేఫ్‌ను క్లోజ్ చేయించారు.

వందసార్లైనా జైలుకు వెళ్తా : కేటీఆర్

ఇవాళ ఉదయం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ తనకు చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని అన్నారు. కేసీఆర్, హరీశ్‌రావును కాళేశ్వరం కమిషన్ ఎదుట కూర్చోబెట్టి పైశాచిక ఆనందం పొందారని విమర్శించారు. ఇప్పటికే మూడుసార్లు పిలిచారని, 30 సార్లు పిలిచినా విచారణకు వెళ్తానని స్పష్టం చేశారు. తనను అరెస్టు కూడా చేయవచ్చని, అయితే తెలంగాణ కోసం గతంలోనే జైలుకు వెళ్లి వచ్చానని వ్యాఖ్యానించారు. మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడేది లేదన్నారు. ఒక్కసారి కాదు



వందసార్లయినా జైలుకు వెళ్తానని, కానీ కేసీఆర్ లక్షల సైన్యాన్ని టచ్ చేసే ధైర్యం మీకు ఉందా అని ప్రశ్నించారు. ఫార్ములా -ఈ కార్ రేసులో ఎలాంటి తప్పు చేయలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపైన కూడా ఏసీబీ కేసులు ఉన్నాయని, లై డిటెక్టర్ పరీక్షలకు సిద్ధమా? అని కేటీఆర్ మరోసారి ముఖ్యమంత్రికి సవాల్ విసిరారు.

ఇంటికా..? జైలుకా..?

అయితే విచారణకు తర్వాత కేటీఆర్ ఇంటికి వస్తారా లేక అరెస్టై జైలుకు వెళ్తారా..? అనేది ఉత్కంఠగా మారింది. ఫార్ములా-ఈ రేస్ కోసం ఒప్పందాలు, నిధుల విడుద కోసం కేబినెట్ ఆమోదం, ఆర్థిక శాఖ అనుమతి లేకపోవడం, ఈసీ అనుమతి వంటి వివరాలపై ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. గ్రీన్ కో తప్పుకోవడం, ఎలక్టోరల్ బాండ్స్ కొనుగోళ్ల ద్వారా బీఆర్ఎస్‌కు వచ్చిన నిధులు వంటి కీలక అంశాలపై సమాచారం రాబడుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే కేటీఆర్‌ను అదుపులోకి తీసుకుంటారా అనేది సస్పెన్స్ గా మారింది. ఇవాళ సాయంత్రం 5 గంటల వరకు విచారణ కొనసాగితే, ఆ తర్వాత అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది.

లాయర్లతో హరీశ్‌రావు చర్చలు..!!

కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరైన నేపథ్యంలో మరోవైపు తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు న్యాయవాదులతో సమావేశం కావడం ఆసక్తిగా మారింది. ఏసీబీ విచారణకు సంబంధించిన అంశాలపై వారితో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశం నేపథ్యంలో కేటీఆర్ అరెస్టు కాబోతున్నారా..? అనేది పార్టీ వర్గాలను మరింత టెన్షన్ పెట్టిస్తోంది

## పిల్లల తల్లితో పెళ్లి కొడుక్కి పెళ్లి చేసిన బ్రోకర్ లు

**విజయవాడ నివాస్ న్యూస్ జూన్ 16**

వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్న యువతిని మధ్యవర్తులు పెళ్లికాని అమ్మాయిగా నమ్మించి.. రూ.4లక్షలు కట్నం తీసుకొని పెళ్లి చేసి మోసం చేశారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారులి కొద్ది రోజుల క్రితం నలుగురు దళారీల ద్వారా విజయవాడలో ఒక సంబంధం ఉందని తెలుసుకొని కర్ణాటకకు చెందిన యువకుడి కుటుంబ సభ్యులు.. స్థానిక పెద్దలతో కలిసి పల్లవి అనే యువతిని చూడటానికి వచ్చాడు.యువతి నచ్చి వివాహం చేసుకునేందుకు అంగీకరించారు. యువతి తల్లిదండ్రుల వైద్యం నిమిత్తం రూ.2 లక్షలు, బ్రోకర్లకు రెండు లక్షలు ఇచ్చారు. కర్ణాటకలో వివాహం చేసుకుంటామంటే మధ్యవర్తులు కాదు కూడదంటూ విజయవాడలోనే చేయాలని దుర్గ గుడిలో వివాహం చేయించారు. అనంతరం కర్ణాటకకు వెళ్లిపోయారు. వెళ్లిన దగ్గర నుంచి పెళ్లికూతురు పల్లవి భర్తను దూరం పెడుతోంది. అనుమానం రావడంతో నిలదీయగా తనకు పెళ్లి అయి ఇద్దరు పిల్లలు ఉన్నారని, తనను ఐదు రోజులు కాంట్రాక్టుకు మాట్లాడుకున్నారని రూ.50 వేలు ఇస్తామని, 35 వేలు మాత్రమే ఇచ్చారని, మిగిలిన డబ్బులు బ్రోకర్లు తీసుకున్నారని చెప్పింది. దీంతో మోసపోయినట్లు గ్రహించి బాధితుడు విజయవాడ కృష్ణలంక పోలీసులను ఆశ్రయించాడు. కర్ణాటకలోని గంగావతిలో స్థిరపడ్డ తెలుగు కుటుంబానికి చెందిన ఓ యువకుడికి 34 ఏళ్లు వచ్చినా వివాహం కాకపోవడంతో ఆంధ్రాలో మధ్యవర్తులను ఆశ్రయించాడు. కర్ణాటకలో ఉంటున్న తెలుగువారైన యువకుడి తల్లిదండ్రులు.. కుమారుడికి పెళ్లి సంబంధాలు కుదరకపోవడంతో ఏపీలో సైతం సంబంధాలు చూడమని శ్రీదేవికి చెప్పారు. తనకు తెలిసిన విజయవాడకు చెందిన తాయారు అనే పెళ్లిళ్ల మధ్యవర్తిని శ్రీదేవి వారికి పరిచయం చేసింది. విజయవాడకు చెందిన తాయారు, పార్వతి, విమల,




ఆటో డ్రైవర్ అప్పారావులు కృష్ణలంకకు చెందిన ఓ యువతిని.. అతడి కుటుంబ సభ్యులకు చూపించి గత నెల 13న విజయవాడలో పెళ్లిచూపులు తతంగం సైతం జరిపించారు. అమ్మాయి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేదంటూ పెళ్లికి ముందే రూ.3.5లక్షలు వరుడి కుటుంబం వద్ద మధ్యవర్తి వసూలు చేశాడు. ఈనెల 5న ఇంద్రకీలాద్రిపై యువకుడితో పల్లవి వివాహం సంప్రదాయబద్ధంగా జరిగింది. 7న కర్ణాటకలోని గంగావతిలో నవదంపతుల రిసెప్షన్ ఘనంగా నిర్వహించారు. పల్లవి వెంట వచ్చిన ఆమె సోదరుడు హరీష్ రిసెప్షన్ అయ్యాక తన తల్లికి బాగోలేదంటూ వరుడి కుటుంబం వద్ద రూ.50వేలు తీసుకొని అదృశ్యమయ్యాడు. భర్తతో కాపురం చేసేందుకు పల్లవి నిరాకరించడంతో కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చింది. పల్లవిని నిలదీయగా తనకు గతంలోనే వివాహం అయిందని, భర్త, ఇద్దరు పిల్లలున్నారని చెప్పడంతో నవ వరుడి కుటుంబ సభ్యులు అవాక్కయ్యారు. తనను భర్త వదిలేయడంతో పిల్లలతో కలిసి జీవిస్తున్నానని, ఐదు రోజులు పెళ్లికూతురుగా నటిస్తే రూ.50వేలు ఇస్తామని ఆశ చూపి తాయారు, పార్వతి, విమల, అప్పారావు అనే దళారీల మాటలు నమ్మి ఈ పెళ్లి చేసుకున్నట్లు పల్లవి తెలిపింది. తన పేరు పల్లవి కాదని, అసలు పేరు ఆమని అని చెప్పడంతో మోసపోయామని బాధిత కుటుంబ సభ్యులు గ్రహించారు.

## జాగృతి లీడర్లను తయారు చేసుకుంటున్న కవిత !

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

జూన్ 16 తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తన పొలిటికల్ లాంచింగ్ భిన్నంగా ఉండేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ముందుగా జాగృతిని బలోపేతం చేసుకుంటున్నారు. ప్రతి రోజూ..తెలంగాణ జాగృతి ఆఫీసులో చేరికలు జరుగుతున్నాయి. మరో వైపు కొత్తగా జాగృతిలో ఉండే వారికి ట్రైనింగ్ ప్రోగ్రాం ప్రారంభించారు. లీడర్ అనిపించుకోవాలంటే.. ఎలాంటి లక్షణాలు ఉండాలి, ఎలా ప్రజాపోరాటాలు చేయాలి.. అనే దానిపై ప్రత్యేకమైన శిక్షణా తరగతులను జాగృతి క్యాడర్ కు అందించాలని నిర్ణయించారు. పార్టీలోకి యువతను ఆకర్షించడానికి కవిత వ్యూహాత్మకంగా ముందడుగు వేస్తున్నారని అనుకోవచ్చు. బీఆర్ఎస్ తోసంబంధం లేకుండా కవిత జాగృతిని బలోపేతం చేసుకుని జాగృతి పేరుతోనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.



బీఆర్ఎస్ కార్యక్రమాల్లో పాల్గొ నడం లేదు. కానీ మా పార్టీ బీఆర్ఎస్ అంటున్నారు. కేటీఆర్ ను కూడా మా వర్కింగ్ ప్రెసిడెంట్ అంటున్నారు.

లో ప్రాధాన్యం లేకపోవడం వల్ల .. పార్టీ కార్యక్రమాలకు పిలవకపోవడం వల్ల కవిత సొంత రాజకీయాలు చేస్తున్నారు. ఈ అంశంపై కేసీఆర్ కు అసంతృప్తి ఉన్నా కవిత తగ్గడం లేదు. ఫామ్ హౌస్ కు వెళ్లినా కేసీఆర్ మాట్లాలడలేదు. దీంతో ఆమెకు కేసీఆర్ మద్దతు లేదని చెబుతున్నారు. కానీ కవితపై చర్యలు తీసుకునే అవకాశం కనిపించడం లేదు. కవిత ఏదైనా సొంత రాజకీయ ప్రకటన చేస్తే అప్పుడు నిర్ణయం తీసుకుంటారని అంచనా వేస్తున్నారు.

## గిరిజనులు వేసుకున్న గుడిసెలను తొలగిస్తున్న అటవీ శాఖ పోలీస్ అధికారులు



ములుగు నివాస్ న్యూస్ జూన్ 16

అటవీ భూములలో గిరిజనులు వేసుకున్న గుడిసెలను తొలగిస్తున్న అటవీశాఖ, పోలీసు అధికారులు ములుగు జిల్లా – ఏటూరునాగారం మండలం రోహీర్ బీట్ పరిధిలోని చల్పాక రహదారి వెంట అటవీ భూములలో గిరిజనులు వేసుకున్న గుడిసెలను జేసీబీ, డోజర్ వాహనాలతో తొలగిస్తున్న అటవీశాఖ, పోలీసు అధికారులు కర్రలతో ఎదురు దాడి చేసి వాహనాలను తరిమిన గిరిజనులు

## తహసీల్దార్ అఫిసులో విరిగిన స్టీల్ కుర్చీకి సపోర్టుగా పెట్టిన ఫైళ్లు ఇటుక వారిని కుర్చీకి సపోర్ట్



మంచిర్యాల్ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 16

మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం నెన్నెల తహసీల్దార్ కార్యాలయంలో ని సబ్ రిజిస్ట్రార్ అఫిసుకు వచ్చే వారి కోసం స్టీల్ కుర్చీ ఏర్పాటు చేయగా దానికి ఓ వైపు కాలు విరిగింది దానికి సపోర్టుగా కార్యాలయ ఫైళ్లు సిమెంట్ ఇటుక పెట్టారు వివిధ పనుల కోసం వచ్చిపోయే వారంతా ఆ కుర్చీ పై కూర్చునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇకనైనా దానికి మరమ్మతులు చేయంచాలని ప్రజలు కోరుతున్నారు

## బాసరలో గోదావరిలో మునిగి నలుగురు హైదరాబాద్ వాసులు మృతి



నిర్మల్ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 16

నిర్మల్ జిల్లా బాసరలోని గోదావరిలో స్నానానికి దిగి నలుగురు మృతి ముగ్గురు మృతదేహాలను గుర్తించగా.. గల్లంతైన మరొకరి ఆచూకీ కోసం గాలింపు పోలీసులకు సమాచారం ఇచ్చిన భక్తులు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు మృతులంతా హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్ వాసులుగా గుర్తింపు అందరూ ఒకే కుటుంబానికి చెందిన వారిగా నిర్ధారించిన పోలీసులు.

## విద్యుత్ దా ఘా తం తో ఇద్దరు మృతి వ్రాయాలు కోరుట్ల



జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ జూన్ 16

కోరుట్లజగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో విషాదం చోటుచేసుకుంది. స్థానిక బాలాజీ వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో విగ్రహాలను మరో ప్రాంతానికి తరలించే క్రమంలో విద్యుదాఘాతం సంభవించింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి తరలించి చికిత్స అందిస్తున్నారు. వినాయక విగ్రహాలను క్రేన్ సాయంతో మరో ప్రాంతానికి తరలిస్తున్న క్రమంలో స్ట్రీట్‌లైన్ విద్యుత్ తీగలు తగిలి ప్రమాదం చోటు చేసుకున్నట్టు సమాచారం.

## జగన్ పర్యటనకు అనుమతి లేదు

నివాస్ న్యూస్ ప్రతినిధి

పల్నాడు జిల్లా : సత్తెనపల్లి నియోజకవర్గం రెంటపాళ్లలో వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం చేపట్టనున్న పర్యటనకు అనుమతులేమీ లేవని పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ప్రకటించారు. ఈ మేరకు నరసరావుపేటలోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం విలేకర్లతో మాట్లాడారు. జగన్ పర్యటనపై వైసిపి సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి పోలీసు అనుమతి కోరినా పూర్తి సమాచారం ఇవ్వలేదని, ఏ సమాచారం ఇవ్వాలో తెలియజేసే పత్రాలను పోలీసు అధికారులు ఇచ్చినా వారు సమాచారం అందించలేదని చెప్పారు. ఎంతమంది జనం రావడానికి అవకాశం ఉంది? ఎంత మందికి ఏర్పాట్లు చేస్తున్నారు? బ్యారికేడ్లు, ఇతర ఏర్పాటు సంబంధించి తీసుకుంటున్న చర్యలేమీటో వివరించలేదని చెప్పారు. కార్యక్రమానికి ఎవరు పూర్తి బాధ్యతలు తీసుకుంటున్నారు, వాహనాల వివరాలు అడిగామని చెప్పారు. నిబంధనల ప్రకారం పోలీసు శాఖ అడిగిన అన్ని పత్రాలూ ఇస్తే మరోసారి అనుమతిని పరిశీలిస్తామని తెలిపారు.

## వేములవాడలో సెక్షన్ 144 అమలులోకి




రాజన్న సిరిసిల్ల జిల్లా నివాస్ న్యూస్ జూన్ 16

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ పట్టణంలో భద్రతా చర్యల భాగంగా పోలీస్ శాఖ కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. బ్రిడ్జి నుండి వేములవాడ రాజన్న ఆలయం వరకు కూల్చివేతల కార్యక్రమాన్ని శాంతియుతంగా, అడ్డంకులు లేకుండా చేపట్టేందుకు బి ఎన్ ఎస్ ఎస్సెక్షన్ 163(3), సెక్షన్ 144 CrPC అమలులోకి తీసుకువచ్చారు. ఈ మేరకు జూన్ 16, 2025 ఉదయం 6 గంటల నుంచి కూల్చివేతల పనులు పూర్తయ్యే వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయని అధికారులు స్పష్టం చేశారు. కూల్చివేతల ప్రాంతమైన ఆలయ ప్రాంగణం నుండి 100 మీటర్ల పరిధిలో ప్రజలు గుమిగూడటం పూర్తిగా నిషేధించబడినట్లు పేర్కొన్నారు. అధికారుల సూచన మేరకు ప్రజలు సహకరించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని కోరారు..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో టీపీసీసీ చీఫ్ సాక్ష్యం రేపు ఏసీపీ ఎదుట మహేశ్ గౌడ్ వాంగ్మూలం




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 16

2023 ఎన్నికల సమయంలో ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు పోలీసుల అభ్యర్థన మేరకు హాజరుకానున్న మహేశ్ గౌడ్ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో మరో కీలక ముందడుగు పడింది. ఈ కేసులో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ సాక్షిగా వాంగ్మూలం నమోదు చేయనున్నారు. ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అధికారుల అభ్యర్థన మేరకు మహేశ్ కుమార్ గౌడ్ రేపు ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయానికి వెళ్లనున్నారు. అక్కడ ఆయన ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి అధికారుల ముందు వాంగ్మూలం ఇవ్వనున్నారు. 2023 నవంబర్ లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల సమయంలో మహేశ్ కుమార్ గౌడ్ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ప్రచారం ఉధృతంగా సాగుతున్న తరుణంలో, ఆయన ఫోన్‌ను అప్పటి ప్రభుత్వం ట్యాప్ చేసిందన్నది ప్రధాన ఆరోపణ. ఈ ఆరోపణల నేపథ్యంలోనే, ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా మహేశ్ కుమార్ గౌడ్ వాంగ్మూలాన్ని అత్యంత కీలకమైనదిగా దర్యాప్తు సంస్థలు పరిగణిస్తున్నాయి. ప్రస్తుతం పీసీసీ అధ్యక్షుడిగా కొనసాగుతున్న మహేశ్ కుమార్ గౌడ్ ఇచ్చే వివరాలు ఈ కేసులో దర్యాప్తును మరింత లోతుగా కొనసాగించడానికి దోహదపడతాయని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. పోలీసుల విజ్ఞప్తి మేరకు ఆయన ఈ విచారణకు పూర్తిస్థాయిలో సహకరించేందుకు అంగీకరించినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై ఇప్పటికే పలువురు అనుమానితులను, ఇతర బాధితులను పోలీసులు విచారించి, వారి నుంచి కూడా వివరాలు సేకరించిన విషయం విదితమే.

## జూన్16న జనాభా గణనకు గెజిట్ నోటిఫికేషన్.




ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 16

ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న దేశ జనాభా గణన ప్రక్రియ వేగంగా సాగుతోంది. సోమవారం (జూన్ 16) జనాభా గణనకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆదివారం హెూంమంత్రి 16 జనాభా గణనపై సమీక్ష నిర్వహించిన అనంతరం ఈ విషయాన్ని వెల్లడించారు. దేశవ్యాప్తంగా 16 వ జనాభా గణన 2027లో జరగనుంది. మొత్తం రెండు దశల్లో జనాభాగణన జరుగనుంది. మొదటి దశలో ఇంటి జాబితా ఆపరేషన్ ద్వారా గృహాల పరిస్థితి, ఆస్తులు, సదుపాయాలకు సంబంధించిన వివరాలు సేకరించనున్నారు. రెండవ దశలో జనాభా గణన చేస్తారు. ప్రతి వ్యక్తికి సంబంధించిన జనాభా, సామాజిక–ఆర్థిక, సాంస్కృతిక ,ఇతర వివరాలు సేకరిస్తారు. ఇందులో కులగణన కూడా నిర్వహించనున్నారు. కులం గణన: 1931 తర్వాత తొలిసారిగా ఈ జనాభా గణనలో కులాల వివరాలు కూడా సేకరించనున్నారు. ఈసారి జనాభా గణన డిజిటల్ పద్ధతిలో మొబైల్ అప్లికేషన్ల ద్వారా నిర్వహించునున్నారు. ప్రజలు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం కూడా ఉంటుంది. మార్చి 1, 2027నుంచి దేశవ్యాప్తంగా జనాభా గణను చేపట్టనున్నారు. లడఖ్, జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని మంచుతో కప్పబడిన ప్రాంతాల్లో మాత్రం ముందుగా అంటే అక్టోబర్ 1, 2026నుంచి జనాభాగణన నిర్వహించనున్నారు. ఈ భారీ ప్రక్రియ కోసం సుమారు 34 లక్షల ఎన్యూమరేటర్లు ,సూపర్‌వైజర్లు1.3 లక్షల మంది ఇతర సిబ్బంది పాల్గొననున్నారు. నిధులు: జనాభా గణన ప్రక్రియకు రూ.13 వేల కోట్లకు పైగా ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు. ఇది స్వాతంత్ర్యం తర్వాత 8వ జనాభాగణన. మొత్తం మీద 16వ జనాభా గణన. గతంలో 2021లో జరగాల్సిన జనాభా గణన కోవిడ్–19 మహమ్మారి కారణంగా వాయిదా పడింది.

## నేడు సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్ భేటీ!

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 16



సీఎం రేవంత్ రెడ్డి సోమవారం మంత్రులతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో జరగనున్న ఈ క్యాబినెట్ భేటీలో పలు కీలక అంశా లపై చర్చించనున్నారు. ఇటీవలే ప్రమాణం చేసిన కొత్త మంత్రులు వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ ఈ సమావేశంలో పాల్గోనున్నారు. వారి పరిచయ కార్యక్రమం కూడా ఉంటుంది. కొత్త మంత్రులకు వారి శాఖల బాధ్యతలు, ప్రభుత్వం లక్ష్యాలపై సీఎం దిశానిర్దేశం చేసే ఛాన్స్ ఉంది. క్యాబినెట్ భేటీలో ప్రధానంగా నాలుగు అంశాలపై చర్చ జరుగు తుందని తెలుస్తోంది. రైతు భరోసా, స్థానిక ఎన్నికలు, రాజీవ్ యువ వికాసం, కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు.. ఏపీ చేపట్టేందుకు సిద్ధమైన బనకచర్ల ప్రాజెక్టుపైనా క్యాబినెట్ లో చర్చ జరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం వానాకాలం సీజన్ ముందుగానే ప్రారంభమై నందున రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా పథకం అమలు, గత యాసంగి పెండింగ్ నిధుల చెల్లింపులపై క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. గత మాదిరికాకుండా వారం రోజుల్లోపు చెల్లింపులు పూర్తి చేయడంపై దృష్టి పెట్టే అవకాశం ఉంది. అదేవిధంగా యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం పురోగతిపై కూడా క్యాబినెట్ సమావేశంలో సమీక్ష జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై క్యాబినెట్ కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన సన్నాహాలు, పార్టీ వ్యూహాలపై కూడా మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించే అవకాశం ఉంది. ముందుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలా.. లేదా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలా..? అనేదానిపై మంత్రుల అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి తెలుసుకోనున్నారు. దానికి తగ్గట్టు ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ముందుకు వెళ్లే అవకాశం ఉంది. ఇప్పటికే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక ప్రకటన చేశారు. ఈ నెలాఖరులో నోటిఫికేషన్ వస్తుందని, క్యాబినెట్ లోచర్చించిన తరువాత ఎన్నికల తేదీలపై ప్రకటన చేస్తామని చెప్పారు. దీంతో ఇవాళ జరిగే క్యాబినెట్ సమావేశంలో స్థానిక సంస్థ ల ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుంది.. ఎన్నికలు ఎప్పుడు జరగనున్నాయనే విషయంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మరోవైపు.. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన ఎన్డీఎస్ఏ నివేదికలు, విజి లెన్స్ నివేదికలు.. అలాగే ప్రస్తుతం విచారణలో ఉన్న ఇతర ముఖ్యమైన కేసులపైనా క్యాబినెట్ లో మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించనున్నట్లు సమాచారం. అంతేకాక.. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టుపైకూడా క్యాబినెట్ లో చర్చించే అవకాశం ఉంది.

## ఇరాన్ ట్రంప్‌ను చంపాలని చూస్తోంది.. నెతన్యాహు సంచలన వ్యాఖ్యలు!

**ఇరాన్ అణు కార్యక్రమానికి వ్యతిరేకంగా ట్రంప్‌కు జూనియర్ పార్ట్‌నర్‌నన్న ఇజ్రాయెల్ ప్రధాని**

**గతంలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యకు ఇజ్రాయెల్ ప్లాన్?**

**ఆపరేషన్ రైజింగ్ లయన్‌ను అడ్డుకున్న ట్రంప్ అని కథనాలు**

**ఇజ్రాయెల్-ఇరాన్ దాడుల మధ్య రద్దయిన అమెరికా-ఇరాన్ అణు చర్చలు**

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 16




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను హతమార్చేందుకు ఇరాన్ ప్రయత్నిస్తోందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సంచలన ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలు ఇజ్రాయెల్, ఇరాన్, అమెరికా మధ్య ఇప్పటికే నెలకొన్న ఉద్రిక్త వాతావరణాన్ని మరింత తీవ్రతరం చేశాయి. ఇరాన్ విషయంలో నెతన్యాహు మొదటినుంచీ కఠిన వైఖరి అవలంబిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఘర్షణలు, ఇరాన్ అణు కార్యక్రమంపై పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. నెతన్యాహు ఇటీవల ఒక బహిరంగ కార్యక్రమంలో మాట్లాడుతూ... ఇరాన్ డొనాల్డ్ ట్రంప్‌ను చంపాలనుకుంటోంది అని అన్నారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని వ్యతిరేకించే ప్రయత్నాల్లో తాను ట్రంప్‌కు జూనియర్ పార్ట్‌నర్‌గా వ్యవహరించానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇరాన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ ఇటీవల దాడులు జరిపిన నేపథ్యంలో నెతన్యాహు ఈ ఆరోపణలు చేశారు. పలు నివేదికల ప్రకారం 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేపట్టిన చర్యల్లో భాగంగా ఆ దేశ కీలక నేత అయతొల్లా అలీ ఖమేనీని లక్ష్యంగా చేసుకోవాలని ఇజ్రాయెల్ భావించినట్లు తెలుస్తోంది. అయితే, ఈ ప్రతిపాదిత ఆపరేషన్‌ను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అడ్డుకున్నారని సమాచారం. "ఇరాన్ ఇంకా ఏ అమెరికన్‌ను చంపలేదు కదా? అమెరికన్లపై ఇరాన్ ప్రత్యక్ష దాడికి పాల్పడితేనే అలాంటి తీవ్ర చర్యల గురించి ఆలోచించాలి" అని ట్రంప్ స్పష్టం చేసినట్లు కథనాలు వెలువడ్డాయి. అయితే, ట్రంప్‌తో జరిగిన సంభాషణల గురించి నిర్దిష్ట వివరాలను ధ్రువీకరించడానికి లేదా ఖండించడానికి నెతన్యాహు నిరాకరించారు. "జరగని సంభాషణల గురించి చాలా తప్పుడు వార్తలు వస్తుంటాయి. వాటిలోకి నేను వెళ్లాలనుకోవడం లేదు. మా దేశ రక్షణకు ఏది అవసరమో అది మేము చేస్తాం" అని ఆయన అన్నారు. ఇక, నెతన్యాహు చేసిన తాజా ఆరోపణలు మధ్యప్రాచ్యంలో నెలకొన్న అస్థిర పరిస్థితిని, ఈ వివాదం వ్యక్తిగత స్థాయికి చేరిన తీరును స్పష్టం చేస్తున్నాయి. మాజీ, ప్రస్తుత నాయకులు ఇప్పుడు మాటల యుద్ధానికే కాకుండా, బహుశా ప్రత్యక్ష దాడులకు కూడా లక్ష్యంగా మారే ప్రమాదం కనిపిస్తోంది.

## కాంగ్రెస్ పార్టీ అగ్రనేత్రి సోనియా గాంధీకి మరోసారి ఆరోగ్య సమస్య!


హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 16



కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ ఆదివారం రాత్రి ఢిల్లీలోని సర్ గంగా రామ్ ఆస్పత్రిలో చేరారు ఉదర సంబంధించిన సమస్యలతో బాధపడుతూ ఇక్కడి గ్యాస్ట్రో విభాగంలో చేరినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి ప్రస్తుతం ఆమె వైద్యుల పరిశీలనలో ఉన్నట్లు తెలిపాయి. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఆరోగ్యం మరోసారి క్షీణించింది. ఉదర సంబంధిత సమస్యల కారణంగా ఆదివారం రాత్రి ఆమెను ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రిలో చేర్పించారు. తన పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉందని చెబుతున్నారు. జూన్ 7న, సోనియా సాధారణ చెకప్ కోసం సిమ్లాలోని ఇందిరా గాంధీ మెడికల్ కాలేజీకి కూడా వెళ్లారు. అంతకుముందు, ఫిబ్రవరి 2025లో కడుపు సమస్యల కారణంగా సర్ గంగా రామ్ ఆసుపత్రిలో చేర్చారు. ఆమె వయస్సు ప్రస్తుతం 78 సంవత్సరాలు దృష్ట్యా, ఆమె ఆరోగ్య పరీక్షల కోసం ఎప్పటి కప్పుడు ఆసుపత్రిని సందర్శిస్తున్నారు.

## నిద్రలేని రాత్రులు గడుపుతున్నాం ఇరాన్‌లో భారత విద్యార్థుల పరిస్థితి

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 16



ఇజ్రాయెల్–ఇరాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో అక్కడున్న భారత విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇజ్రాయెల్ దాడుల్లో వందలాది భారతీయ మెడికల్ విద్యార్థులు ఇరాన్‌లో చిక్కుకుపోయారు. గత మూడు రోజులుగా నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని పలువురు విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాంబు దాడుల శబ్దాలతో బేస్‌మెంట్‌లలోకి పరిగెడుతున్నామని తెలిపారు.

# 2029లో నిర్వహించే యోచనలో కేంద్రం

**ఒకే దేశం-ఒకే ఎన్నిక' విధానంలో భాగంగానే దేశవ్యాప్తంగా రెండు దఫాల్లో జమిలి ప్రక్రియ 2029లో కొన్ని రాష్ట్రాలతో కలిపి లోక్‌సభ ఎన్నికలు 2034 నాటికి మిగతా రాష్ట్రాలనూ కలిపి జమిలి 129వ రాజ్యాంగ సవరణ బిల్లుపై రాష్ట్రాలకు జేపీసీ రాజకీయ పార్టీలతోపాటు ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకుల అభిప్రాయాలనూ స్వీకరిస్తున్న కమిటీ**




హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 16

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు.. ఈసారి లోక్‌సభ ఎన్నికలతో కలిసి జమిలిగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' విధానంలో భాగంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను 2029లో లోక్‌సభ ఎన్నికలతో పాటు నిర్వహించాలనే యోచనలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉంది. ఐతే 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' విధానాన్ని దేశవ్యాప్తంగా ఒకే దశలో కాకుండా.. రెండు దశల్లో కొలిక్కి తేవాలని కేంద్రం భావిస్తోంది. అంటే.. దేశంలోని దాదాపు సగం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను 2029 లోక్‌సభ ఎన్నికలతోపాటు నిర్వహించాలని, అనంతరం 2034లో జరిగే సార్వత్రిక ఎన్నికల నాటికి మిగతా సగం రాష్ట్రాలకు కూడా కలిపి నిర్వహించాలని కేంద్రం యోచిస్తోంది. లోక్‌సభ ఎన్నికలతోపాటే అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలనే దిశగా అడుగులు వేస్తున్న మోదీ సర్కారు.. ఈ పనిని రెండు దఫాలుగా సాకారం చేయడం సులభతరం అవుతుందని భావిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను తొలిదఫా జమిలిగా నిర్వహించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు రాష్ట్ర అసెంబ్లీకి చాలా దఫాలు పార్లమెంటుతో కలిపే ఎన్నికలు జరిగాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక జరిగిన 2014 ఎన్నికలు కూడా జమిలిగానే నిర్వహించారు. అయితే ఆ తర్వాత 2018లో నాటి కేసీఆర్ ప్రభుత్వం లోక్‌సభతో కాకుండా సుమారు ఐదు నెలల ముందుగానే అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లింది. 2023లోనూ అదే కొనసాగింది.

రెండు దశల వ్యూహం ఎందుకంటే..

ఒకే దేశం-ఒకే ఎన్నిక వ్యవహారం ఒకేసారి తేలేది కాదన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. పార్లమెంటు ఎన్నికలు గత ఏడాదే జరగగా.. వాటితోపాటు కేవలం నాలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కింల అసెంబ్లీ ఎన్నికలు మాత్రమే జరిగాయి. మిగిలిన రాష్ట్రాలన్నింటిలోనూ ఎన్నికలు కొంత ముందు, లేదంటే కొంత వెనక జరిగాయి. కొన్ని రాష్ట్రాల్లోనైతే ఏకంగా మూడేళ్ల ముందు కూడా జరిగాయి. బిహార్, అసోం, గోవా, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, పాండిచ్చేరి, పంజాబ్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల శాసనసభలకు 2021-2022లో ఎన్నికలు జరిగాయి. ఇక ఢిల్లీలో ఈ ఏడాదే ఎన్నికలు జరగగా, బిహార్‌లో వచ్చే సెప్టెంబరు-అక్టోబరులో జరగనున్నాయి. అయితే 2024 పార్లమెంటు ఎన్నికలకు సుమారు ఏడాది ముందుగానీ, ఏడాది తర్వాతగానీ అసెంబ్లీ ఎన్నికలు జరిగిన రాష్ట్రాలను ఒక క్యాటగిరీగా తీసుకోవాలని కేంద్రం యోస్తోంది. అంటే 2028, 2029లో ఎన్నికలు జరగాల్సి ఉన్న రాష్ట్రాలను తొలి విడతలో పరిగణనలోకి తీసుకోనున్నారు. 2028లో తెలంగాణతోపాటు మధ్యప్రదేశ్, కర్ణాటక, ఛత్తీసగఢ్, రాజస్థాన్, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, మిజోరం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. 2029లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, హరియాణ, జార?ండ్, మహారాష్ట్ర ఉన్నాయి. ఈ 16 రాష్ట్రాలకు 2029 పార్లమెంటు ఎన్నికలతో కలిపి జమిలి ఎన్నికలు నిర్వహించనున్నారు. మిగతా 15 రాష్ట్రాల్లో ఏవైనా ఈ పరిధిలోకి వచ్చే అవకాశాలున్నాయా? అన్నది కూడా పరిశీలిస్తారు. అలా లేని వాటన్నింటినీ.. 2034 నాటికి ఒకే దేశం-ఒకే ఎన్నిక పరిధిలోకి తేవాలని యోచిస్తున్నట్లు సమాచారం.

పీఎస్‌యూలు, మాజీ న్యాయమూర్తుల అభిప్రాయాలు కూడా

ఒకే దేశం-ఒకే ఎన్నికకు సంబంధించి 129వ రాజ్యాంగ సవరణ బిల్లును గత ఏడాది డిసెంబరులో పార్లమెంటులో ప్రవేశపెట్టారు. పార్లమెంటు-అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహించడానికి సంబందించిన అంశాలను ఇందులో పొందుపరిచారు. అంతకుముందు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ.. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు మాత్రమే కాకుండా స్థానిక సంస్థల ఎన్నికలను కూడా ఒకేసారి నిర్వహించాలని సిఫారసు చేసింది. పార్లమెంటు-అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన 100 రోజుల్లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సూచించింది. అయితే ప్రస్తుతానికి పార్లమెంటు-అసెంబ్లీ ఎన్నికలు ఏకకాలంలో అనే అంశంపైనే బిల్లును రూపొందించారు. తొలుత ఈ అంకాన్ని పూర్తిచేస్తే.. ఆ తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు కూడా ఏకకాలంలో అన్న అంకానికి తెరతీసే అవకాశాలున్నాయి. మరోవైపు129వ రాజ్యాంగ సవరణ బిల్లుపై నియమించిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) కూడా ఆ అంశంపై అభిప్రాయ సేకరణకు అన్ని రాష్ట్రాల్లో పర్యటిస్తోంది. తొలుత ఈ కమిటీలో 31 మందిని నియమించగా.. ఆ తర్వాత కొన్ని చిన్న పార్టీలు తమకు కూడా ప్రాతినిధ్యం కల్పించాలని కోరాయి. ఇందుకు కేంద్రం అంగీకరించడంతో ఆ సంఖ్య 39కి పెరిగింది.

రాష్ట్రాల్లో జేపీసీ పర్యటన..

జాయింట్ పార్లమెంటరీ కమిటీలో బీజేపీ నుంచి అనురాగ్ ఠాకూర్, బాన్సురి స్వరాజ్, కె.లక్ష్మణ్, సీఎం రమేశ్ తదితరులుండగా.. కాంగ్రెస్ నుంచి ప్రియాంకాగాంధీ, మనీశ్ తివారీ, రణదీప్ సూర్జేవాలా, టీడీపీ నుంచి గంటి హరీశ్, జనసేన నుంచి వల్లభనేని బాలశౌరి, వైసీపీ నుంచి వైవీ సుబ్బారెడ్డి, దేశంలోని పలు ఇతర పార్టీల ఎంపీలు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ ఇప్పటికే ఐదు రాష్ట్రాల్లో పర్యటించింది. మహారాష్ట్ర, పంజాబ్, హరియాణ తదితర రాష్ట్రాల్లో కేవలం రాజకీయ పార్టీల అభిప్రాయాలే కాకుండా.. ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకుల అభిప్రాయాలను కూడా తీసుకుంటోంది. అనేకసార్లు ఎన్నికలు రావడం వల్ల ఆయా సంస్థలు, బ్యాంకులకు ఏమైనా ఇబ్బందులున్నాయా? వాటి కార్యకలాపాలకు ఆటంకం ఏర్పడుతుందా? అన్న విషయాలపైనా అభిప్రాయ సేకరణ చేస్తోంది. అదే సమయంలో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తుల అభిప్రాయాలు కూడా సేకరించినట్లు సమాచారం. ఇప్పటికే ఐదుగురు మాజీ సీజేలతో మాట్లాడామని, మరింతమంది అభిప్రాయాలు కూడా తీసుకుంటామని కె.లక్ష్మణ్ తెలిపారు.

# రెచ్చిపోయిన మహిళ ఆ వ్యక్తి గుండెపై గన్నుపెట్టి

**జనాల్లో నేర ప్రవృత్తి బాగా పెరిగిపోయింది. చిన్న చిన్న విషయాలకు కూడా తీవ్రంగా స్పందిస్తున్నారు. అవతలి వాళ్లను గాయపర్చడానికి.. చంపడానికి కూడా వెనుకాడడం లేదు.**

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 16




మగాళ్లే అనుకుంటే.. ఆడవాళ్లు క్రూరంగా తయారు అవుతున్నారు. తాజాగా, ఓ మహిళ పెట్రోల్ బంక్ సిబ్బందిపై తీవ్రస్థాయిలో రెచ్చిపోయింది. వారితో జరిగిన గొడవ సందర్భంగా గన్నుతో బెదిరింపులకు దిగింది. ఏకంగా పెట్రోల్ బంక్ సిబ్బంది గుండెపై గన్ను పెట్టి వార్నింగ్ ఇచ్చింది. ఈ సంఘటన ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో ఆదివారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం హర్‌దోయ్‌కి చెందిన ఓ ఫ్యామిలీ స్థానికంగా ఉండే పెట్రోల్ బంకు దగ్గరకు కారులో వెళ్లింది. ఆ కారు గ్యాస్‌తో నడిచేది అవ్వటంతో.. పెట్రోల్ సిబ్బందిని పిలిచి గ్యాస్ నింపమన్నారు. రజినీష్ కుమార్ వారి దగ్గరకు వచ్చాడు. కారులో ఉన్న వారందరి భద్రతను దృష్టిలో పెట్టుకుని.. కిందకు దిగమని ఎంతో మర్యాదగా చెప్పాడు. కారులో ఉన్న ఎహసాన్ ఖాన్ కిందకు దిగాడు. రజినీష్ కుమార్‌తో గొడవ పెట్టుకున్నాడు. ఆ గొడవ చిలికి చిలికి గాలి వానలా తయారయ్యింది. ఈ నేపథ్యంలోనే రజినీష్ కుమార్.. ఎహసాన్‌ను కుడి మోచేత్తో తోసేశాడు. దీంతో ఎహసాన్ కూతురు ఆరీబా కోపం కట్టలు తెంచుకుంది. కోపంతో రజినీష్‌ను ముందుకు తోసేసింది. ఆ వెంటనే కారు దగ్గరకు పరిగెత్తింది. అక్కడే ఉన్న జనం గొడవను ఆపడానికి ప్రయత్నించసాగారు. కొద్దిసేపటి తర్వాత ఆరీబా గన్నుతో అక్కడికి వచ్చింది. నేరుగా రజినీష్ దగ్గరకు వెళ్లింది. గన్ను తీసి అతడి గుండె మీద పెట్టింది. 'నేను కాలిస్తే.. మీ ఇంట్లో వాళ్లు కూడా నిన్ను గుర్తుపట్టలేరు' అని అంది. ఆ వ్యక్తి ఏ మాత్రం వెనక్కు తగ్గలేదు. ఆరీబా తల్లి కలుగజేసుకుంది. కూతుర్ని పక్కకు లాగింది. ఈ కథ ఇంతటితో ముగియలేదు. రజినీష్ ఆరీబా కుటుంబసభ్యులపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారందరినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎహసాన్ పేరు మీద ఉన్న గన్నును సీజ్ చేశారు.

# మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వాకిటి శ్రీహరి





నివాస్ న్యూస్ ప్రతినిధి.

తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నేడు తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య డైరీ డెవలప్మెంట్ క్రీడలు మరియు యువజనుల శాఖ మంత్రిగా బాధ్యతలను చేపట్టిన డా వాకిటి శ్రీహరి సోమవారం ఉదయం 10:14ని లకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రివర్యులు పెద్దలు మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు సమక్షంలో పదవి బాధ్యతలు చేపట్టిన మంత్రివర్యులు అనంతరం పదవి బాధ్యతలు చేపట్టిన మంత్రివర్యులకు రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎంపీలు , పలువురు ఎమ్మెల్యేలు మరియు పలు కార్పొరేషన్ల చైర్మన్లు పలు శాఖల అధికారులు తదితరులు మంత్రి ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు తమ అభిమాన నాయకుడు మంత్రిగా పదవీ బాధ్యతలు చేపడుతున్న శుభ సందర్భాన మక్తల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి మరియు రాష్ట్ర నలుమూలల నుండి ముదిరాజ్ బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు

# ఎకరాలతో సంబంధం లేకుండా అందరికీ రైతు భరోసా

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 16



తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాది మంది అన్నదాతలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న రైతు భరోసా పథకం కింద ఆర్థిక సహాయం రేపటి నుంచి వారి బ్యాంకు ఖాతాల్లో జమ కానుంది. ఈ శుభవార్తను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ప్రధాన హామీలలో ఒకటైన ఈ పథకం అమలుతో, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి స్పష్టమైంది. ఎకరాలతో సంబంధం లేకుండా.. అర్హులైన రైతులందరి ఖాతాల్లో ఎకరానికి ఒక్క సీజన్‌కు రూ.6 వేల చొప్పున నిధులు జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

రైతు భరోసా.. సమగ్ర పంట పెట్టుబడి సహాయం..

రైతు భరోసా పథకం అనేది తెలంగాణ రైతన్నలకు పంట పెట్టుబడి కోసం అందించే సమగ్ర ఆర్థిక సహాయ కార్యక్రమం. గతంలో ఉన్న 'రైతు బంధు' పథకం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నూతన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద, అర్హులైన రైతులందరికీ ఏడాదికి ఎకరానికి రూ.12,000 చొప్పున ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఈ మొత్తాన్ని ఖరీఫ్ (వానాకాలం) , రబీ (యాసంగి) సీజన్లకు గాను ఒక్కో విడతలో రూ.6,000 చొప్పున పంపిణీ చేస్తారు. ఈ నిధులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ కూలీ ఖర్చులు వంటి పంట పెట్టుబడి అవసరాలను తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడతాయి. ఈ పథకం గత ప్రభుత్వ విధానాల కంటే మరింత సమ్మిళితమైనది. ఇది భూ యజమానులతో పాటు, కౌలు రైతులు మరియు భూమిలేని వ్యవసాయ కార్మికులను కూడా తన పరిధిలోకి తీసుకువస్తుంది. ధరణి పోర్టల్‌లో నమోదైన భూమి కలిగిన పట్టాదారులు, అటవీ హక్కుల గుర్తింపు పట్టాదారులు కూడా 'రైతు భరోసా'కు అర్హులు. పారదర్శకతను పెంచే లక్ష్యంతో నిధులను నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారు.

హామీల అమలుప్రభుత్వ నిబద్ధత

గత కొన్ని నెలలుగా.. రైతు భరోసా నిధుల విడుదలపై రైతన్నల్లో కొంత ఉత్కంఠ నెలకొంది. అయితే.. నూతన ప్రభుత్వం ఆర్థిక పరిస్థితులను సమీక్షించి, ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఇప్పుడు నిధులను విడుదల చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు నిధుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేశారు. తద్వారా వానాకాలం సాగు ప్రారంభానికి ముందే రైతన్నలకు పెట్టుబడి అందుబాటులోకి వస్తుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో లభిస్తున్న ఈ ఆర్థిక చేయూత, వారిని అప్పుల ఊబి నుంచి బయటపడటంతో పాటు, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడానికి కూడా సహాయపడుతుంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 'ఆరు గ్యారెంటీలలో' రైతు భరోసా కూడా ఒకటి. ఈ గ్యారెంటీలను దశలవారీగా అమలు చేస్తూ, ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం అమలు, తక్షణ నిధుల విడుదల ద్వారా వ్యవసాయ రంగాన్ని సుస్థిరం చేయాలని, రైతుల ఆర్థిక సాధికారతను సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టుదలతో ఉంది. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కూడా సానుకూల ప్రభావాన్ని చూపుతుందని అంచనా


# స్థానిక సంస్థల ఎన్నికలకు వారంలో నోటిఫికేషన్? వస్తుందని నేను చెప్పలేదు : మంత్రి సీతక్క

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 16



స్థానిక సంస్థల ఎన్నికలకు వారంలో నోటిఫికేషన్ వస్తుందని తాను చెప్పలేదని మంత్రి సీతక్క స్పష్టత ఇచ్చారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడుంటాయో వారంలో స్పష్టత వస్తుందని అన్నానని అన్నారు. కేబినెట్?లో నిర్ణయం జరగకుండా నేనెలా చెబుతానని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రులు బహిరంగంగా ప్రకటన చేయడంపై ఇవాళ టీపీసీసీ అధ్యక్షుడు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూస్థానిక సంస్థల ఎన్నికలపై నేడు స్పష్టత వస్తుందని భావిస్తున్నానని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ప్రభుత్వం, పార్టీ కట్టుబడి ఉంది బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఎలా ముందుకెళ్లాలో ఇవాళ స్పష్టత వస్తుందని భావిస్తున్నట్లు ఆమె తెలిపారు. జైలుకు వెళ్లాలనే కుతూహలం కేటీఆర్?కు ఉంది కవిత జైలుకు వెళ్లి రాగానే లిక్కర్? కేసుపై దృష్టి మళ్లించేందుకు బీసీలు, మహిళలు, దళితులపై ప్రేమ ఒలకబోస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్? కూడా సానుభూతి కోసమో, రెచ్చగొట్టడానికే జైలుకు వెళ్లాలని భావిస్తున్నట్లున్నారని అన్నారు. ప్రభుత్వం చట్టప్రకారమే వెళుతోంది ఎలాంటి కక్షలు లేవన్నారు. కక్ష సాధింపే అయితే ప్రభుత్వం రాగానే జైళ్లలో వేసే వాళ్లం కదా అని ప్రశ్నించారు. కక్షలు, కార్పణ్యాలు బీఆర్?ఎస్? వాళ్లకే ఉంటాయని ధ్వజమెత్తారు. రేవంత్? పౌరుషంతో మాట్లాడితే కేటీఆర్? పొగరుతో మాట్లాడుతున్నారనిలి మంత్రి సీతక్క ఆగ్రహించారు. జైలుకు వెళ్లాలనే కుతూహలం కేటీఆర్?కే ఉన్నట్లు ఉందన్నారు

# అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష!



విశాఖపట్నం, నివాస్ న్యూస్ ప్రతినిధి :ఈ నెల 21న విశాఖపట్నంలో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు (జూన్ 16న) సమీక్ష నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ వేడుకకు హాజరవుతున్న నేపథ్యంలో, ఈ కార్యక్రమాన్ని ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందేలా చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదు, అది మన ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు మార్గదర్శకమవుతుంది. ప్రతి ఒక్కరి జీవితంలో యోగా ఒక భాగంగా మారాలని, ఈ కార్యక్రమం లక్షలాది మందిలో స్ఫూర్తిని రగిలించాలన్నదే తమ సంకల్పమని తెలిపారు. ఈ వేడుకలను 'యోగఆంధ్ర-2025' పేరుతో ప్రత్యేకంగా బ్రాండింగ్ చేస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను యోగా కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని సీఎం చెప్పారు. విశాఖపట్నంలోని ఆర్కే బీచ్ నుండి భీమిలి వరకు 26.5 కిలోమీటర్ల బీచ్ రోడ్‌ను యోగా వేడుకలకు వేదికగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ మార్గాన్ని మొత్తం 127 సెగ్మెంట్లుగా విభజించి, ప్రతి సెగ్మెంట్‌కు ప్రత్యేకాధికారులను నియమించాలని సూచించారు. వాలంటీర్లు, వైద్య సదుపాయాలు, లైఫ్ గార్డులు, ట్రాన్స్‌పోర్ట్ లింకులు వంటి అన్ని అవసరమైన ఏర్పాట్లు చేయాలని స్పష్టంగా ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మందిని యోగా కార్యక్రమాల్లో భాగస్వాములుగా చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. విశాఖపట్నంలో కనీసం 5 లక్షల మంది ప్రత్యక్షంగా పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఘనతతో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. భద్రత పరంగా ప్రభుత్వం పటిష్ట ఏర్పాట్లు చేస్తోందని సీఎం తెలిపారు. మొత్తం 8 వేల మంది పోలీసు సిబ్బంది, 1,200 సీసీ కెమెరాలు, డ్రోన్‌ల ద్వారా నియంత్రణ చేపట్టాలని సూచించారు. వర్షం వంటి అనుకోని పరిస్థితులకు ముందస్తు ప్రణాళికగా ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండ్‌ను ప్రత్యామ్నాయ వేదికగా సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి పాల్గొనదలచిన వారు కోడ్ ఆధారిత రిజిస్ట్రేషన్ ప్రక్రియ ద్వారా నమోదు చేసుకోవచ్చని, లైవ్ మానిటరింగ్ కోసం ప్రత్యేక డిజిటల్ మాడ్యూల్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

# కీసర స్నేహా మహిళా పొదుపు సహకరా సొసైటీ నీ కీసర గ్రామం లోకి మార్చండి...మాజీ డైరెక్టర్స్,ప్రెసిడెంట్ డిమాండ్..

**డిసిఓ వెంకటేశ్వర్ రెడ్డి,మేనేజర్ టి.వీణా వ్యవహార శైలి పై హేయం**




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్, 16 నివాస్ న్యూస్ ప్రతినిధి:- మేడ్చల్ జిల్లా కీసర మండల పరిధిలోని స్నేహ మహిళా పరస్పర సహాయ సహకార పొదుపు మరియుపరపతి సొసైటీ లో కీసర గ్రామం లో దాదాపుగా 20 మహిళా గ్రూప్లు ఉన్నాయి. మహిళ స్నేహా పరస్పర పొదుపు సొసైటీ నీ కీసర ఎంపీడిఓ ఆఫీస్ ప్రక్కన ఉన్న మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోకి మార్చాలన్నా నిర్ణయాన్ని స్నేహా మహిళా సహకార సొసైటీ మాజీ డైరెక్టర్లు రాంపల్లీ అరుంధతి, ఎం వీరమణి చిర్యల్, గోదుమకుంటా పద్మా , మాజీ ప్రెసిడెంట్ స్వప్నా కలసి తీవ్రంగా వ్యతిరేకించారు. సొసైటీ మహిళలు ఏకమై పాత సొసైటీ భవనం ముందు కూర్చొని, ధర్నా చేస్తూ నిరస తెలిపారు.ప్రక్కన ఉన్నా ఆరోగ్య కేంద్రంలోకీ సొసైటీ భవనం మార్చడం వల్ల రాకపోకలకు,సమావేశాలకు, చాలా ఇబ్బందీ కలుగుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ స్నేహా మహిళా సొసైటిని కీసర గ్రామంలోనీ ప్రభుత్వా బిల్డింగ్ లోకి మార్చాలని కోరారు. కానీ ఆరోగ్య కేంద్రంలోకి మార్చడం వల్ల అక్కడ ప్రజల రద్దీ, హాస్పటల్ వాసన కూ మహిళలందరూ ఇబ్బందులు ఎదుర్కొంటారు అని,అందుబాటులో ఉన్నా కీసర గ్రామంలోనీ బిల్డింగ్ లను వదిలేసి, అందరి మహిళల అభిప్రాయానికి విరుద్ధంగా, డిసిఓ వెంకటేశ్వర్ రెడ్డి, మనేజర్ టి,వీణా ఇష్టానుసారంగా ఆరోగ్యకేంద్ర లొకి మార్చడాన్ని వ్యతిరేకిస్తున్నామని, అన్నారు.పరస్పర సహాయ సహకార సొసైటీ నీ కీసర విలేజ్ లోకి మార్చే దాక మా వంతుగా పోరాటం చేస్తామని మాజీ డైరెక్టర్స్,అరుంధతి, వీరమణి, పద్మా , మాజీ ప్రెసిడెంట్ స్వప్నా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ మహిళా సహకార సొసైటీ మహిళలు అందరూ పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా నివేశ స్థలాలు లేని నిరుపేదలకు నివేశ స్థలాలు ఇచ్చి గృహ నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టాలని డిమాండ్.. నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు..






క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 16. ఎన్నికల హయాంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా నివేశ స్థలాలు లేని నిరుపేదలకు నివేశ స్థలాలిచ్చి గృహ నిర్మాణాన్ని ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన అచ్చంపేట లోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద అర్జీల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూడు గూడు లేని నిరుపేదలకు అండ సిపిఐ అని పేద ప్రజలు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీపేదల కోసం పోరాడుతూనే ఉంటుందని ఆయన అన్నారు. అచ్చంపేటతోపాటు వివిధ గ్రామాలలో నివేశ స్థలాలు లేని నిరుపేదలు ఉన్నట్లు గుర్తించామని తెలియజేశారు.కూటమి ప్రభుత్వం ప్రకటించినట్లు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సీట్లు స్థలాలు ఇచ్చి పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని యోగ్యమైన గృహనిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అర్హత కలిగిన వితంతు వికలాంగులు వయోవృద్ధులకు అందాల్సిన పెన్షన్ కొంతమందికి అందటం లేదని నిజమైన లబ్ధిదారులను ప్రభుత్వపరంగా రీ సర్వే చేసి అర్హత కలిగిన వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ప్రభుత్వం ప్రకటించిన పెన్షన్ విడుదల చేయాలని కోరారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద ప్రజల హక్కులను పరిరక్షించబడే విధంగా ఉద్యమాన్ని సిపిఐ ఆధ్వర్యంలో నిరంతరం కొనసాగుతూ ఉందని తెలిపారు.అనంతరం నివేశ స్థలాలు లేని నిరుపేదలు నివేశ స్థలాల కోసం వ్రాయించుకున్న నివేష స్థల అర్జీలను వెంటనే స్థానిక తహశీల్దార్ కార్యాలయంలోడిటి అధికారికి అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో అచ్చంపేట మండల సిపిఐ కార్యదర్శిహాషేక్.మస్తాన్, బుజ్జి,హా సిపిఐ కార్యవర్గ సభ్యులు సంపంగి, ఏడుకొండలు, షేక్.మౌలాలి, షేక్.జాన్బిబేగం,మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారలకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు.....





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్, 16 నివాస్ న్యూస్ ప్రతినిధి:- ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారలకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి కలెక్టరు (86) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే ధరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దైవ సేవకులు ఐక్యంగా ఉండాలని నీతి, శాంతి మార్గమును సత్యమును అనుసరించాలని ఈసదస్సు లో ఏర్పాటు..

క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 16. క్రోసూరు మండల లార్డ్ జీసస్ పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో దైవ సేవకుల సదస్సు పెరికపాడు గ్రామం లో సోమవారం రోజు ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ సువార్తికులు, వాక్యోపదేశకులు పాస్టర్ జడ జాన్ రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వాక్యోపదేశకులు జాన్ రాజు మాట్లాడుతూ సేవకుడికి ఉండవలిసినవి 7 అంశాలు గురించి వివరణ ఇచ్చారు.మండలం లోని దైవ సేవకులు ఐక్యతగా కలిగి ఉండాలని సూచించారు.క్రీస్తు గురించి పలు రకాల అంశాలను ప్రస్థావించారు. ప్రతి ఒక్కరూ దేవునికి దెగ్గరగా ఉండి, సమాధానం కలిగి ఉండాలని, నీతి కలిగి ఉండాలని, శాంతి మార్గమును ఆచరించాలని ఆయన సందేశం ఇచ్చారు.పాస్టర్ జడ జాన్ రాజు ను సంఘస్థులు దుశ్శాలవతో సత్కరించారు.అనంతరం విందు ఏర్పాటు చేసి ప్రార్ధనలు ముగించారు.ఈ కార్యక్రమంలో క్రోసూరు మండలం లార్డ్ జీసస్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ పౌలు, సెక్రెటరీ జడ నాగరాజు, మాజీ ప్రెసిడెంట్ దివాకర్ సీయోను బాబు,సేవకులు సంఘస్థులు పాల్గొన్నారు.



# లక్ష్యం మేరకు మొక్కలు నాటి సంరక్షించాలి నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా.వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి శాఖ వారి పరిధిలో మొక్కలు పెంచి కాపాడాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆయా శాఖల అధికారులకు సోమవారం సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో మొక్కలు పెంచాలన్నారు. శాఖలకు ఇచ్చిన లక్ష్యాల మేరకు మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని చెప్పారు



# అలాంటి వారికే అవకాశాలు ఎక్కువంటున్న నిధి అగర్వాల్..!



స్లో అండ్ స్టడీ విన్స్ ద రేస్ అనే ఫార్ములాతో వస్తున్న అవకాశాలను చేసుకుంటూ వెళ్తుంది ఉత్తరాధి భామ నిధి అగర్వాల్. అక్కినేని బ్రదర్స్ నాగ చైతన్య అఖిల్ ఇద్దరితో సినిమాలు చేసిన నిధి అగర్వాల్ ఆ సినిమాలు నిరాశపరచడంతో కెరియర్ రిస్క్ లో పడ్డది. ఆ టైం లోనే పూరీ జగన్నాథ్ ఇస్మార్ట్ శంకర్ అమ్మడికి మంచి బ్రేక్ ఇచ్చింది. ఆ సినిమాలో మరో హీరోయిన్ నభా నటేష్ ఉన్నా కూడా నిధి గ్లామర్ షోకి ఎక్కువ మార్కులే పడ్డాయి. ఆ సినిమాతో కెరియర్ జోష్ వచ్చినా ఆ తర్వాత మళ్లీ యదావిధిగానే ఆఫర్లు లేకుండాపోయాయి. ఇక ఖాళీగా ఎందుకని గల్లా అశోక్ తొలిపరిచయంగా చేసిన హీరో సినిమాలో నటించింది నిధి అగర్వాల్. ఈ గ్యాప్ లో కోలీవుడ్ షిఫ్ట్ అయిన అమ్మడు అక్కడ జయం రవి శింబు లాంటి స్టార్ హీరోలతో నటించి క్రేజ్ తెచ్చుకుంది. తెలుగులో కన్నా తమిళంలో ఎక్కువ పాపులర్ అయ్యింది నిధి అగర్వాల్. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో తన సినీ జర్నీపై స్పందిస్తూ.. సినిమాల్లో 20 శాతం నటనకు 80 శాతం అందానికి ప్రాముఖ్యత ఉంటుందని చెప్పింది. కేవలం టాలెంట్ ఉంటేనే ఛాన్సులు వస్తాయంటే తాను ఒప్పుకోను..

# సెకండ్ ఇన్నింగ్స్ కి రెడీ అంటున్న ముద్దుగుమ్మ..!

బెంగళూరు భామ ప్రణీత నటించిన తక్కువ సినిమాలతోనే తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. స్టార్ హీరోయిన్ క్రేజ్ తెచ్చుకోకపోయినా సరే ప్రణీత అంటే ఇష్టపడే ప్రేక్షకులు కూడా ఉన్నారని చెప్పొచ్చు. కన్నడంలో పోకిరి రీమేక్ సినిమాతో తెరంగేట్రం చేసిన ప్రణీత తెలుగులో కూడా సినిమాలు చేసింది. యువ హీరోలు తనీష్ రామ్ సినిమాల్లో నటించిన ప్రణీత సుభాష్ పవన్ కళ్యాణ్ అత్తారింటికి దారేది సినిమాలో కూడా నటించి మెప్పించింది. ఓ పక్క సినిమాలు చేస్తూనే సడెన్ గా అమ్మడు పెళ్లి చేసుకుని షాక్ ఇచ్చింది. బిజినెస్ మెన్ నితిన్ రాజ్ తో ప్రణీత పెళ్లి అందరిని సర్ ప్రైజ్ చేసింది. ప్రణీతకి అప్పుడే పెళ్లి చేసుకోవాలనే ఆలోచన లేకపోయినా నితిన్ రాజ్ పెళ్లి ప్రపోజల్ తెచ్చే సరికి ఆమె కాదనలేకపోయిందట. ఈ జూన్ లో ఒక బేబీకి కూడా జన్మనిచ్చింది ప్రణీత. ఆఫ్టర్ మ్యారేజ్ సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చిన ప్రణీత కరోనా లాక్ డౌన్ టైం లో తన సోషల్ యాక్టివిటీస్ తో ప్రేక్షకులను అలరించింది. తనవంతు సాయంగా కొవిడ్ లాక్ డౌన్ టైం లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసింది ప్రణీత. ఇక ఇప్పుడు ప్రణీత మళ్లీ సినిమాలు చేసేందుకు రెడీ అంటుంది. సెకండ్ ఇన్నింగ్స్ గురించి మాట్లాడుతూ




ఒక మదర్ గా నా కర్తవ్యాన్ని పూర్తి చేశాను.. ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాను అంటూ చెప్పింది. పాపని పుట్టగానే నీ కర్తవ్యం పూర్తయిందా అంటూ ప్రణీత మీద నెటిజెన్లు కామెంట్ చేస్తున్నారు. అయితే భర్త ఎంత బిజినెస్ మెన్ అయినా కూడా తనకంటూ ఒక జాబ్ రోల్ ఉండాలని మళ్లీ తనకు ఇంత క్రేజ్ తెచ్చిన సినిమాల పైనే ఫోకస్ చేయాలని చూస్తుంది ప్రణీత. అందుకే తన ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ అలరిస్తుంది. ఈమధ్యనే మళ్లీ తన హాట్ ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ని ఎట్రాక్ట్ చేస్తుంది ప్రణీత.

# ఎన్టీఆరా.. మజాకా.. జపాన్ భాషలో రప్ఫాడించాడు..!

మెగా పవర్ స్టార్ రాంచరణ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కాంబినేషన్లో తెరకెక్కిన మూవీ 'ఆర్ఆర్ఆర్ (రౌద్రం రణం రుధిరం). మెగా నందమూరి అభిమానులతోపాటు యావత్ ఇండియన్ ప్రేక్షకులను 'ఆర్ఆర్ఆర్' మూవీ ఓ రేంజులో ఆకట్టుకుంది. విడుదలకు ముందు నుంచి ఈ సినిమాపై భారీ అంచనాలను పెంచిన రాజమౌళి అందుకు తగ్గట్టుగానే 'ఆర్ఆర్ఆర్'ను తెరకెక్కించింది.'అల్లూరి'గా రాంచరణ్ కొమురంభీంగా రాంచరణ్ సీతగా అలియాభట్ బ్రిటిష్ ప్రిన్సెస్ గా ఓలివియాలు నటించారు. బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ వెటరన్ బ్యూటీ శ్రియ శరణ్ సముద్రఖని తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను నెలకొల్పి నిర్మాతలకు కాసులవర్షం కురిపించింది. తాజాగా ఈ మూవీని జపాన్ భాషలోనూ విడుదల చేస్తున్నారు. ఈక్రమంలోనే 'ఆర్ఆర్ఆర్' బృందం జపాన్ రాజధాని టోక్యోలో పర్యటిస్తోంది. ఉదయం నుంచే రాంచరణ్ ఉపాసన ఎన్టీఆర్ ప్రణతి రాజమౌళి రమ తదితరులు 'ఆర్ఆర్ఆర్' ప్రమోషన్స్ ను ఓ రేంజులో చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు వీడియోలు నెట్టింట్లో వైరల్ గా మారాయి. కొద్దిసేపటి క్రితమే 'ఆర్ఆర్ఆర్' బృందం టోక్యో వీధుల్లో 'దోస్తీ' పాటకు సందడి చేస్తూ రోడ్డును దాటారు. ఈ వీడియోను ఎన్టీఆర్ రాంచరణ్ పోస్టు చేయగా వైరల్ అయింది. అయితే తాజాగా ఎన్టీఆర్ అభిమానులు మరో వీడియోను నెట్టింట్లో వైరల్ చేస్తున్నారు. ఈ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా టోక్యోలో 'ఆర్ఆర్ఆర్' టీం మీడియా ప్రెస్ మీట్ నిర్వహించింది. అయితే ఎన్టీఆర్ ఎవరూ ఊహించని విధంగా జపాన్ భాషలో మాట్లాడి అక్కడి వారిని ఆకట్టుకున్నాడు. జపాన్ భాషలో అభిమానులను పలుకరించడంతోపాటు వారిని ఉత్తేజపరిచాడు. సుమారు 70 సెకన్ల నిడివితో ఉన్న ఈ వీడియో ఎన్టీఆర్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.

నివాస్ సినిమా న్యూస్

# బ్యూటీ విత్ టాలెంట్.. లైగర్ భామ షైనింగ్..



బాలీవుడ్ అందాల భామ అనన్యా పాండే ఇటీవలే రౌడీ బోయ్ విజయ్ దేవరకొండతో లైగర్ సినిమాలో నటించింది. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఆ సినిమా పాన్ ఇండియా రిలీజైంది. సినిమా అంచనాలకు తగినట్టుగా లేకపోవడంతో బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఆ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకున్న అనన్యా పాండే కూడా సినిమా రిజల్ట్ తో డీలా పడ్డది. లైగర్ తో సౌత్ లో సత్తా చాటాలని అనుకున్న అమ్మడికి సినిమా ఫెయిల్యూర్ షాక్ ఇచ్చింది. అంతేకాదు లైగర్ హిట్ కొడితే తెలుగులో వరుస సినిమాలు చేయాలని అనుకున్న ఆలోచనలకు బ్రేక్ పడేలా చేసింది. స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2 సినిమాతో సిల్వర్ స్క్రీన్ కి ఎంట్రీ ఇచ్చిన అనన్యా పాండే చేసిన మూడు నాలుగు సినిమాలకే బ్యూటీ విత్ టాలెంట్ అనిపించుకుంది. లైగర్ సూపర్ హిట్ అయితే ఎలా ఉండేదో కానీ ఆ సినిమా ఫ్లాప్ అవడం అమ్మడికి తెలుగులో మరో ఛాన్స్ రాకుండా చేసింది. ప్రస్తుతం బాలీవుడ్ లో కో గయే హమ్ కహన్ డ్రీం గర్ల్ 2 సినిమాల్లో నటిస్తుంది అనన్యా పాండే. సినిమాలే కాదు వెబ్ సీరీస్ లకు అమ్మడు ఓకే అనేస్తుంది. గెహ్రాయాన్ వెబ్ సీరీస్ లో దీపికా పదుకొనేకి పోటీగా అనన్యా పాండే నటనతోనూ అందంతోనూ మెప్పించింది. సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో కూడా ఫ్యాన్స్ ని ఆకట్టుకుంటుంది